జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 21 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 20 | పేజీలు : 12 | వెల : 4/-

PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

### ఏపీఎస్ఆర్టీసీ సరికొత్త రికార్డు..


## చరిత్రలో ఇదే తొలిసారి

- 19వ తేదీ మాత్రమే రూ. 27.68 కోట్ల ఆదాయం
- సంక్రాంతి రోజున 50.60 లక్షల మంది ప్రయాణీకులకు సేవలు
- ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావు



**అమరావతి**

ఏపీఎస్ఆర్టీసీ గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ సంక్రాంతికి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ నెల 19న రూ. 27.68 కోట్ల రికార్డు స్థాయి ఆదాయాన్ని సంస్థ సాధించిందని ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. సాధారణ ఛార్జీలతోనే ప్రత్యేక బస్సులను విస్తృతంగా నడపడం, ప్రయాణీకులు ఆర్టీసీ సేవలను విశేషంగా ఆదరించడంతో అదే రోజు 50.60 లక్షల మంది ప్రయాణీకులు బస్సులు ప్రయాణించారని వెల్లడించారు. ఆర్టీసీ చరిత్రలో ఒకేరోజులో ఇంత ఆదాయం ఆర్జించడం ఇదే తొలిసారి. సంక్రాంతి తిరుగు ప్రయాణం దృష్ట్యా ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యాలు - మిగతా3లో



### తమిళనాడులో మళ్లీ గవర్నర్ Vs సర్కార్

- అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్
- జాతీయ గీతాలాపనకు నో చెప్పిన స్పీకర్
- మంగళవారం నుంచి ప్రారంభమైన తమిళనాడు అసెంబ్లీ సమావేశాలు
- వాకౌట్ చేసిన గవర్నర్- గతంలోనూ ఇలా సభ నుంచి వెళ్లిపోయిన ఆర్ఎన్ రవి
- మైకును స్విచ్ఛాఫ్ చేశారు, మాట్లాడనివ్వలేదు : గవర్నర్ కార్యాలయం
- మేం ఇచ్చిన ప్రసంగాన్నే చదవాలి : సీఎం స్టాలిన్
- గవర్నర్ ప్రసంగించినట్టుగానే సమాధం చేయిస్తాం : సీఎం
- రెండేళ్లలో మూడుసార్లు వాకౌట్

## ఏపీకి రండి..
# పెట్టుబడులు పెట్టండి




- బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్ ఆంధ్రప్రదేశ్
- దావోస్ వేదికపై పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు పిలుపు
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను చూశాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని పిలుపు
- 2047 నాటికి భారత్ ప్రపంచ శక్తిగా మారుతుంది.. అందులో ఏపీ మొదట నిలుస్తుంది

**అమరావతి**

ఏపీని మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని, పారిశ్రామికవేత్తలకు రాష్ట్రం అతిపెద్ద మార్కెట్ అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్‌లోని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికపై అన్నారు. ఏపీకి వచ్చి రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తోన్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా పరిశీలించాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను చూశాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని, అందులో ఏపీ మొదట నిలుస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. దావోస్ పర్యటనలో రెండో రోజు జరిగిన 'ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్' అంశంపై సీఐఐ బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో సీఎం ప్రసంగించారు. దేశంలోకి - మిగతా3లో

## బీజేపీ చేతిలోనే
# దేశం సురక్షితం



- తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం
- దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా బీజేపీ శ్రేణులు పనిచేస్తున్నాయన్న మోదీ
- జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పలు వ్యాఖ్యలు
- బీజేపీ కార్యకర్త అనిపించుకోవడమే నాకు గర్వకారణం: మోదీ
- నాయకత్వం మారినా, గమ్యం మారొద్దు!

## ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి



- ఉగాది నుంచి 50% గ్రీన్ కవర్ ప్రాజెక్టు అమలుకు పవన్ ఆదేశం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యం
- ప్రాజెక్టులో అన్ని ప్రభుత్వ శాఖలు భాగస్వాములు కావాలని స్పష్టం
- కాలుష్యాన్ని నియంత్రించే, స్వజాతి మొక్కలకే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశం


**అమరావతి**

రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపే లక్ష్యంగా చేపట్టిన 'గ్రీన్ కవర్' ప్రాజెక్టును ఉగాది నుంచి అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) పండుగలోపు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ బృహత్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలూ త్రికరణ శుద్ధిగా పాలుపంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో '50% గ్రీన్ కవర్' ప్రాజెక్టుపై అటవీ, పర్యావరణ శాఖలతో పాటు - మిగతా3లో




## ఏపీలో ఆర్ఎంజెడ్ రూ.83 వేల కోట్ల పెట్టుబడులు...

- దావోస్‌లో మంత్రి నారా లోకేశ్ ప్రకటన..
- దావోస్ వేదికగా ఏపీకి 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి
- ప్రముఖ సంస్థ ఆర్ఎంజెడ్ గ్రూప్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం
- విశాఖలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్, డేటా సెంటర్ ఏర్పాటు
- రాయలసీమలో ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ పార్క్ నిర్మాణం



## ఢిల్లీ ప్రజలకు గుడ్‌న్యూస్

- గ్రేడ్-4 నేపథ్యంలో విధించే కఠిన ఆంక్షలకు తాత్కాలిక సడలింపు
- ఢిల్లీ నగరం తీవ్రమైన గాలికాలుష్య సమస్యతో సతమతమవుతున్న సంగతి తెలిసిందే
- గాలి నాణ్యత గత ఆదివారం 440కి చేరుకొని అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది

# వైసీపీలో కనిపిస్తున్న నిశ్శబ్దం



**ఒంగోలు :** వైసీపీలో ఇటీవలి కాలంలో కనిపిస్తున్న నిశ్శబ్దం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. పార్టీ ఓటమి తర్వాత సాధారణంగా ఎదురుదాడి ఎక్కువగా ఉండాల్సిన సమయంలో, చాలా మంది కీలక నేతలు పూర్తిగా మౌనంగా ఉండటం ప్రశ్నలు లేవనెత్తుతోంది. కొందరు మాత్రమే మీడియా ముందుకు వచ్చి పార్టీ తరఫున మాట్లాడుతుండగా, మిగతావారు ఎందుకు వెనుకంజ వేస్తున్నారు అన్నదే ఇప్పుడు ప్రధాన అంశంగా మారింది. పార్టీ పరిస్థితి కష్టంగా ఉన్నప్పుడు, బలమైన నాయకత్వం బయటకు వచ్చి కార్యకర్తలకు ధైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. కానీ ప్రస్తుతం అలాంటి దృశ్యం పెద్దగా కనిపించడం లేదు. అవకాశాలు లేవంటే అర్థం చేసుకోవచ్చు. కానీ అవకాశం ఉన్నా కూడా చాలామంది నేతలు మీడియా ముఖం చూడకపోవడం పార్టీ శ్రేణుల్లో అసంతృప్తిని పెంచుతోంది. పార్టీ లైన్ దాటి మాట్లాడొద్దన్న అప్రత్యక్ష ఆంక్షలున్నాయా? లేక స్వచ్ఛందంగా మౌనం పాటిస్తున్నారా? అన్న సందేహాలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు రాయలసీమ వైసీపీకి బలమైన అడ్డాగా ఉండేది. అక్కడి నుంచి గట్టిగా పార్టీ వాయిస్ వినిపించేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారినట్టుగా కనిపిస్తోంది. కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాత్రమే తరచుగా మీడియా ముందుకు వచ్చి స్పందిస్తున్నారు. మిగిలిన నేతలు మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. ఇది సీమ కార్యకర్తల్లో అయోమయాన్ని కలిగిస్తోంది. నెల్లూరు జిల్లా పరిస్థితి కూడా అంతే. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తన నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారన్న ప్రచారం తప్ప, జిల్లా స్థాయిలో పార్టీ తరఫున బలమైన ప్రకటనలు వినిపించడం లేదు. ఇతర నియోజకవర్గాల నేతలు కూడా ముందుకు రాకపోవడం గమనార్హం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అయితే వైసీపీ కార్యకలాపాలే కనిపించని స్థాయిలో నిశ్శబ్దం నెలకొంది.

విజయవాడ , ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో పేర్ని నాని (, దేవినేని అవినాష్ మాత్రమే అప్పుడప్పుడు మీడియా ముందు మాట్లాడుతున్నారు. ఉభయ గోదావరి జిల్లాల నుంచి పార్టీ వాయిస్ దాదాపు వినిపించడం లేదు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు అవసరమైనప్పుడు మాత్రమే స్పందిస్తున్నారన్న అభిప్రాయం ఉంది. ఉత్తరాంధ్ర ప్రాంతంలో కూడా కొద్దిమందే కనిపిస్తున్నారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ , ధర్మాన సోదరులు అప్పుడప్పుడే మీడియా ముందుకు వస్తున్నారు. మొత్తం మీద చూస్తే, పార్టీ అంతర్గతంగా ఏదో అప్రకటిత నియంత్రణ నడుస్తోందా? లేక నాయకులే పరిస్థితిని గమనిస్తూ మౌనం పాటిస్తున్నారా? అన్న ప్రశ్నలు వైసీపీలో మరింత బలంగా వినిపిస్తున్నాయి. పార్టీ భవిష్యత్ దిశ ఏంటన్నది స్పష్టత రావాల్సిన సమయమిదే.

ప్రస్తుతం వైసీపీలో అంతర్గతంగా అసంతృప్తి పెరుగుతోందన్న మాట ఆ పార్టీ నాయకుల నుంచే వినిపిస్తోంది. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై పైచేయి సాధించేందుకు ఎంచుకున్న వ్యూహాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వడం లేదని వారు భావిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం వైసీపీ చేస్తోందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఇవన్నీ గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే ప్రారంభమయ్యాయని, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటికి క్రెడిట్ తీసుకుంటున్నారని ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ ప్రచారం ప్రజల్లో పెద్దగా ప్రభావం చూపడం లేదని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. ఏ పని చేసినా అది జరిగినప్పుడే చెప్పుకోవాలి అన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉందని అంటున్నారు. నిజంగా ఆ పనులు అప్పట్లో జరిగి ఉంటే, అప్పుడే వాటిని ప్రజల ముందు బలంగా ఉంచాల్సిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఆలస్యంగా చెప్పుకుంటున్న మాటలకు ప్రజలు పెద్దగా స్పందించడం లేదని వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకొక వైపు సోషల్ మీడియా ప్రచారం కూడా పార్టీకి కలిసి రావడం లేదన్న చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటున్న కార్యక్రమాల్లో చేసిన వ్యాఖ్యలను కోట్ చేస్తూ, వాటిని వక్రీకరించి పోస్టులు పెట్టడం ద్వారా లాభం ఉంటుందని భావించారు. కానీ ఈ ప్రయత్నం కూడా ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందని నేతలే చెబుతున్నారు. ఇలాంటి అనుచిత ప్రచారం వల్ల ప్రభుత్వానికి నష్టం కంటే, తమకే నష్టం జరుగుతోందన్న భావన పార్టీ లోపల పెరుగుతోంది. మొత్తంగా చూస్తే వైసీపీ ఎంచుకున్న రాజకీయ ఎత్తులు పనిచేయడం లేదన్న భావన బలపడుతోంది. ఇదే సమయంలో పార్టీ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న నాయకుల సంఖ్య కూడా పెరుగుతోందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ముందుగా వీరిని నిలువరించాల్సిన అవసరం ఉందని కొందరు సూచిస్తున్నా, అధిష్టానం నుంచి స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని అంటున్నారు. పోయేవారు పోతే పోనీయండి అన్న ధోరణి కొనసాగుతుండటంతో మిగిలిన నాయకుల్లోనూ నిరాశ పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో చిన్న అవకాశం దొరికినా పార్టీ వీడేందుకు సిద్ధంగా ఉన్నామని కొందరు బహిరంగంగానే చెబుతున్నారని సమాచారం. ఒకప్పుడు బలమైన కేడర్, స్పష్టమైన వ్యూహాలతో ముందుకు సాగిన పార్టీ ఇప్పుడు అయోమయంలో ఉందన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందాలంటే కేవలం ప్రచారంతో కాకుండా, స్పష్టమైన దిశానిర్దేశం, నాయకత్వ నిర్ణయాలు అవసరమన్న చర్చ వైసీపీ వర్గాల్లోనే సాగుతోంది. ఇదిలా ఉండగా, గత ఎన్నికల సమయంలోనే తాను మళ్లీ పోటీ చేయబోనని నాని ప్రకటించారు. తన సోదరుడి కుమారుడిని రాజకీయ వారసుడిగా సూచించినా, పార్టీ పెద్దల ఆలోచన వేరేలా ఉన్నట్లు తెలుస్తోంది. నానిని నియోజకవర్గ రాజకీయాల నుంచి తప్పించి, పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించాలన్న అభిప్రాయం ఉన్నట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. 2029 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వస్తే, ఆయనకు రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటి పదవులు దక్కే అవకాశముందన్న ప్రచారం కొనసాగుతోంది. ఇందులో ఎంత నిజం ఉందో రానున్న రోజుల్లో తేలాల్సి ఉంది.

## ఏపీకి రండి..
## పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీ ఆకర్షించినట్టు చెప్పారు. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఇంధనం, డిజిటల్ ఇన్ ఫ్రా, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులకు నెలకొన్న అవకాశాలపై సెషన్‌లో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, తదితర రంగాల్లో పెట్టుబడుల గురించి ముఖ్యమంత్రి వివరించారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఏపీ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామిక వేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవే కనెక్టివిటీ తదితర అంశాలపై దష్టి పెట్టినట్టు చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా సహకరిస్తోందని, వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోను డ్రోన్లను ఉపయోగిస్తామని సీఎం చెప్పారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీ నుంచి లాంచ్ చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. 1,054 కిలోమీటర్ల సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీ బలమని చెప్పారు. వచ్చే 34 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందన్నారు. దశాబ్దాలుగా దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నాను. దావోస్‌కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటాను. కొత్త ఆలోచనలు పంచుకుంటాను. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తాను. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నాం. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుంది. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తి చాటేలా టీమ్ ఇండియాగా అంతా కలిసి పనిచేద్దామని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులకు పిలుపునిచ్చిన సీఎం. దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చినా అంతా భారత్ కే ప్రాతినిధ్యం వహిస్తున్నాం. వచ్చే రెండేళ్లలో భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా 2047 నాటికి అగ్రస్థానానికి చేరుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ సరికొత్త రికార్డు..
## చరిత్రలో ఇదే తొలిసారి

-మొదటిపేజీ తరువాయి

తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి సమర్థవంతంగా నడిపింది. సాధారణ ఛార్జీలతో ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంచడం వల్ల ప్రయాణ వ్యయ భారాన్ని తగ్గించుకోవడానికి పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలు, సొంత వాహనాలకన్నా ఆర్టీసీ బస్సులను ఎంచుకున్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, సూపర్‌వైజర్లను ఆర్టీసీ ఎండీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఏపీలో ఆర్ఎంజెడ్ రూ.83 వేల కోట్ల పెట్టుబడులు...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పెట్టుబడి సమీకరణ దిశగా కీలక ముందడుగు పడింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు (ఔజుఖీ-2026) వేదికగా రాష్ట్ర ప్రభుత్వం భారీ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రముఖ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఆర్ఎంజెడ్ (=ఫ్గీ) గ్రూప్‌తో 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 83,000 కోట్లు) వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరినట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ప్రకటించారు. ఈ పెట్టుబడి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా విశాఖపట్నంలో 10 మిలియన్ చదరపు అడుగుల (1 కోటి చ.అ.) విస్తీర్ణంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (+జజ) పార్క్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీంతో పాటు 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్లస్టర్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులతో విశాఖ నగరాన్ని కీలకమైన డిజిటల్, జీసీసీ, ఏఐ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాంతీయ సమాన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రాయలసీమలో 1,000 ఎకరాల విస్తీర్ణంలో భారీ ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ పార్క్‌ను కూడా ఈ భాగస్వామ్యంలో భాగంగా అభివృద్ధి చేయనున్నారు. ఇది రాయలసీమ పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందంపై మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. "రాష్ట్ర ప్రభుత్వ స్పష్టమైన విధానాలు, పనులను కచ్చితంగా పూర్తిచేసే సామర్థ్యం, వేగంగా వ్యాపార అనుమతులు ఇవ్వడంలో మా నిబద్ధతే ఈ భారీ పెట్టుబడికి కారణం" అని వివరించారు. ఐటీ, డేటా సెంటర్లు, తయారీ, లాజిస్టిక్స్ రంగాల్లో ఈ పెట్టుబడితో రాష్ట్ర ముఖచిత్రం మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఉగాదిలోపు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

-మొదటిపేజీ తరువాయి

వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనం నింపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 శాతం పచ్చదనం ఉండగా, వచ్చే నాలుగేళ్లలో దీనిని 37 శాతానికి పెంచాల్సి ఉందని, ఇందుకోసం 9 లక్షల హెక్టార్లలో మొక్కలు నాటాలని వివరించారు. ఈ యజ్ఞంలో అన్ని శాఖలు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పవన్ సూచించారు. పరిశ్రమల శాఖ కాలుష్యాన్ని నియంత్రించే మొక్కలు నాటాలని, తీర ప్రాంతాల్లో ఉప్పునీటిని, పెనుగాలులను తట్టుకునే స్థానిక జాతుల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టును కూడా సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. రైతుల భూముల్లో వారికి దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే పండ్ల మొక్కలు, కాలువ గట్ల వెంబడి మొక్కలు నాటేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, బడ్జెట్ కేటాయింపులపై ఆయనతో చర్చిస్తానని పవన్ అన్నారు. ఫిబ్రవరి 5న జరిగే తదుపరి సమావేశానికి పూర్తిస్థాయి ప్రణాళికలతో రావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

## వరుస వివాదాల్లో దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

**అనంతపురం :** ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆశించిన అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఇప్పుడు పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వరుస వివాదాల్లో చిక్కుకోవడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. గత కొంతకాలంగా ఆయనపై వస్తున్న ఆరోపణలు కేవలం వ్యక్తిగత విమర్శలకే పరిమితం కాకుండా, శాంతిభద్రతల సమస్యగా, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే అంశాలుగా మారుతున్నాయి. వివాదాల పరంపర మే 2025లో జిల్లా పరిషత్ సమావేశం వేదికగా ప్రారంభమైంది. జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ పట్ల ఎమ్మెల్యే ప్రసాద్, మరికొందరు అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆమె పర్సనల్ చాంబర్‌లోకి బలవంతంగా చొరబడి, మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోటో ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసభ్య పదజాలంతో దూషించారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మహిళా నాయకురాలి పట్ల ఎమ్మెల్యే తీరుపై అప్పట్లోనే తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇక ఆగస్టు 2025లో వెలుగులోకి వచ్చిన ఒక ఆడియో క్లిప్ ఎమ్మెల్యే రాజకీయ జీవితంలో పెను తుపాను సృష్టించింది. టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్‌ను ఉద్దేశించి ఆయన అసభ్య వ్యాఖ్యలు చేశారని, అనంతపురంలో ఆయన సినిమా 'వార్ 2' ప్రదర్శించకుండా అడ్డుకుంటామని బెదిరించారని ఎన్టీఆర్ అభిమానులు భగ్గుమన్నారు. ఈ వ్యవహారం ముదిరి ఎమ్మెల్యే కార్యాలయంపై దాడులు, నిరసనలకు దారితీసింది. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకుని మందలించడంతో, ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పి సర్దుబాటు చేసుకున్నప్పటికీ, అభిమానుల్లో ఆయనపై ఉన్న ఆగ్రహం చల్లారలేదు. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణలు మరింత తీవ్ర రూపం దాల్చాయి. జనవరి 13న అనంతపురంలోని ఒక ఎగ్జిబిషన్ వద్ద ఎమ్మెల్యే గన్‌మన్ షేక్ షా చేసిన హల్‌చల్ సంచలనం సృష్టించింది. నిర్వాహకుల నుంచి రూ.10 లక్షల మామూలు డిమాండ్ చేశారని, నిరాకరించినందుకు స్టాఫ్‌పై దాడి చేసి భయానక వాతావరణం సృష్టించారని బాధితులు వాపోతున్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు గన్‌మన్‌ను సస్పెండ్ చేసినప్పటికీ, ఈ వ్యవహారం వెనుక ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా, ఇటీవల ఎమ్మెల్యే అనుచరులపై మరిన్ని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అడిగినంత డబ్బు ఇవ్వలేదని ఒక వైన్ షాపును తగలబెట్టించారనే ఆరోపణలున్నాయి. విలువైన భూములను ఆక్రమించుకోవడం లేదా సెటిల్‌మెంట్ల పేరుతో బెదిరింపులకు దిగడం అలవాటుగా మారిందని స్థానికులు చెప్పుకుంటున్నారు. ఆప్రా కళ్ల అద్దాల దుకాణానికి సంబంధించి ఒక భూ వివాదంలో ఎమ్మెల్యే తలదూర్చారు. అసభ్యకరమైన పదజాలంతో దుకాణం మహిళా యజమానిపై వ్యాఖ్యలు చేశారు. ఆ ఆడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఆరోపణలన్నింటినీ ఎమ్మెల్యే వర్గం 'రాజకీయ కుట్ర'గా కొట్టిపారేస్తోంది. అయితే, జిల్లాలో ఎంతోమంది ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, కేవలం దగ్గుపాటి ప్రసాద్ పైనే ఇన్ని రకాల ఆరోపణలు ఎందుకు వస్తున్నాయన్నది ప్రజల ప్రశ్న. నిప్పు లేనిదే పొగ రాదు అన్నట్లుగా, ఆయన అనుచరుల అరాచకాలు శ్రుతి మించుతున్నాయని సామాన్య ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యలు తీర్చాల్సింది పోయి, వసూల్ రాజా అవతారం ఎత్తడంపై ప్రజల్లో అసహనం పెరుగుతోంది. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకుంటున్న తరుణంలో, ఎమ్మెల్యే ప్రసాద్ వ్యవహారం పార్టీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం, పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. నిజానిజాలు విచారణలో తేలాల్సి ఉన్నప్పటికీ, ఒక ప్రజాప్రతినిధిగా ఆయన తన నైతికతను కోల్పోయారనే వాదన బలంగా వినిపిస్తోంది.

## పోలా... అదిరిపోలా...

**తిరుప :** పెళ్లి కాని కుర్రాళ్ల కోసం ఓ ఊరిలో వినూత్న ప్రచారం మొదలైంది. పశువుల పండగ సందర్భంగా, కొందరు యువకులు తమ ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, తమకు పెళ్లికి సిద్ధంగా ఉన్న అమ్మాయిలు కావాలని కోరారు. స్టార్ మార్కులు పెట్టి మరీ ఈ ప్రకటన చేయడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కొత్త తరహా ఆలోచన ఇప్పుడు సోషల్ మీడియాలోనూ, ఊరంతా హాట్ టాపిక్ అయ్యింది. పెళ్లి కాని అబ్బాయిలు ఏం చేస్తారు.. ఏ మ్యాట్రిమోని సైటో లేదా తెలిసిన వాళ్ల ద్వారా అమ్మాయిల్ని వెతుకుతారు. 'ఇలా మా ఇంట్లో అబ్బాయి ఉన్నాడు.. మంచి అమ్మాయి ఉంటే చూసి పెట్టండి.. మావాడికి పెళ్లి చేస్తాం' అంటూ చెబుతుంటారు. కానీ ఓ ఫ్లెక్సీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 'మా ఊర్లో మంచి కుర్రాళ్లు పెళ్లికి సిద్ధంగా ఉన్నారు' అంటూ ఏకంగా వాళ్ల ఫోటోలతో అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చేశారు. ఆ ఫ్లెక్సీలో కనిపిస్తున్న యువకులకు.. మంచి వధువులు కావాలెను అని పెట్టి పెళ్లి కాని యువకులకు స్టార్ మార్క్ పెట్టారు. పండుగకు గ్రామానికి వచ్చే వారు ఈ ఫ్లెక్సీ చూసి షాక్ అయ్యారు.. ఆ అసలు విషయం తెలిసి నవ్వుకున్నారు. చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని కలికిరిపల్లెలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం పశువుల పండగ నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు ఓ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఇందులో కొందరు యువకుల ఫోటోలపై స్టార్ గుర్తులు ముద్రించారు. ముఖ్య గమనిక.. స్టార్ గుర్తు కలిగిన యువకులకు వధువులు కావాలి అని ముద్రించడం కొసమెరుపు. దీన్ని చూసి ప్రతిఒక్కరూ ఇదేదో బాగుందని చర్చించుకున్నారు. వివాహాలు కానీ యువకులు కొత్త తరహా ప్రచారం చేయడం సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది.

స్టార్ మార్కులతో.. సినిమా రేంజ్ బిల్డప్‌తో ఉన్న ఈ బ్యానర్లు చూసి గ్రామస్తులు ఏం ఐడియా రా బాబు అంటూ తెగ నవ్వుకుంటున్నారు. గ్రామీణ పండుగలో ఈ వినూత్న ఆలోచన ఇప్పుడు ఊరంతా హాట్ టాపిక్ అయ్యింది. యువకులు పెళ్లి సంబంధాల కోసం పండుగనే వేదికగా మార్చుకుని అందరి దృష్టిని ఆకర్షించారు. అయితే, ఈరోజుల్లో అమ్మాయిలు డబ్బులు కాదు.. మంచి గుణవంతుడిని భర్తగా ఎంచుకోవాలని గ్రామస్థులు సూచిస్తున్నారు. సాధారణంగా ప్రత్యేకంగా ఏవైనా కార్యక్రమాలు, పుట్టిన రోజు, పెళ్లి వేడుకలు వంటి కార్యక్రమాల సందర్భంగా గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుంటారు. కానీ పెళ్లి కాని యువకులు ఇలా కొత్త తరహాలో ప్రచారం చేయడం హాట్‌టాపిక్ అయ్యింది.

## లిక్కర్ కేసు ఈడీ ఎంట్రీ...
## ఇక దబిడి దిబిడే

**విజయవాడ :** .ఏపీ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి మారినట్లు స్పష్టం అవుతుంది. కేంద్రంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. అక్కడ బిజెపి సారథ్యం వహిస్తోంది. ఏపీలో టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నడుస్తోంది. ఈ రెండు చోట్ల పరస్పరం బిజెపి, టిడిపి కలిసి ముందుకు సాగుతున్నాయి. అయితే ఏపీ విషయానికి వస్తే ప్రతిపక్ష స్థానంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో బిజెపి ఉదాసీనంగా ఉందన్న టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. కొన్ని రకాల వ్యాఖ్యానాలు చేశారు. బిజెపి వైఖరిని తేల్చి చెప్పారు. త్వరలో కొన్ని రకాల సంచలనాలు నమోదవుతాయని కూడా సంకేతాలు ఇచ్చారు. క్షేత్రస్థాయిలో అందుకు తగ్గ పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. మద్యం కుంభకోణం కేసును ఏపీ సిఐడి దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొంతమంది అరెస్టులు జరిగాయి. అందులో కొందరు బెయిల్ పై బయటకు వచ్చారు. అలానే సుప్రీంకోర్టు వరకు వెళ్లి అరెస్టును తప్పించుకోవాలని చూశారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి. కానీ ఆయనకు అవకాశం దక్కలేదు. అరెస్టు తప్పలేదు. ఎలాగోలా బెయిల్ పై బయటకు వచ్చారు మిథున్ రెడ్డి. కానీ అంతకంటే ముందే ఈ కేసులో నిందితుడిగా ఉన్నారు విజయసాయిరెడ్డి. ఆయన మాత్రం అరెస్ట్ కాలేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన ఈ కేసులో సహకారం అందించడం వల్లే అరెస్టు కాలేదని ప్రచారం జరిగింది. అయితే ఈ విషయంలో ఎంత వాస్తవం ఉందో తెలియదు కానీ.. మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేతలను ఇరకాటంలో పెట్టింది మాత్రం విజయసాయిరెడ్డి. ఇప్పుడు అదే విజయసాయి రెడ్డికి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ నుండి పిలుపు వచ్చింది.

## రైతుల ఒకే చోట రిటర్నబుల్ ప్లాట్లు

**విజయవాడ :** రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో భూమిని సమీకరించనున్నారు. ఇప్పటికే ప్రక్రియ కూడా మొదలైంది. మరోవైపు అమరావతి కోసం తొలివిడత భూసమీకరణ సమయంలో చేసిన విధంగా కాకుండా.. రెండో విడతలో భూములు ఇచ్చే రైతులకు ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని సీఆర్డీఏ భావిస్తున్నట్లు సమాచారం. ఏడు గ్రామాల రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచనలో సీఆర్డీఏ ఉన్నట్లు తెలిసింది. అమరావతి రాజధాని కోసం ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఏడు గ్రామాల పరిధిలో 16,666 ఎకరాల భూమిని రెండో విడతలో సమీకరించనున్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనుంది. అయితే తొలివిడతలో మాదిరిగా కాకుండా ఈసారి రైతులందరికీ ఒకేచోట రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించనున్నట్లు సమాచారం. అమరావతి కేపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ దిశగా ఆలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చే రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్డీఏ సింగిల్ లేఅవుట్ అభివృద్ధి చేయనున్నట్లు సమాచారం. ఈ దిశగా సీఆర్డీఏ అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. త్వరలోనే ఈ ప్రతిపాదనకు ఆమోదం కోసం ప్రభుత్వానికి నివేదించనున్నారు. రాజధాని అమరావతి విస్తరణ ప్రణాళికల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతోంది. తొలి దశలో రైతులకు ప్లాట్లు తిరిగి ఇచ్చేందుకు ప్రతి గ్రామంలో లేఅవుట్లను అభివృద్ధి చేశారు. రైతులు తమ గ్రామాల్లోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని పట్టుబట్టడంతో ప్రభుత్వం.. వారి గ్రామాల్లోనే లేఅవుట్లను అభివృద్ధి చేశారు. అయితే ఈ నిర్ణయంతో లేఅవుట్ల అభివృద్ధి తర్వాత ప్రభుత్వానికి లభించిన భూమి వేర్వేరు ప్రాంతాలలో ఉండిపోయింది. పెద్ద కేటాయింపులు చేయడానికి ఒకే చోట పెద్ద మొత్తంలో భూమి అందుబాటులో లేకపోవడం వల్ల ప్రభుత్వానికి సమస్యలు ఎదురయ్యాయి. మరోవైపు ఎక్కువ లేఅవుట్లు ఉండటం వల్ల ప్రతి లేఅవుట్‌కు ప్రత్యేక మౌలిక సదుపాయాలు అవసరమని, దీనివల్ల ఖర్చులు పెరుగుతాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే రెండో విడతలో భూములు అప్పగించే రైతులకు ఒకేచోట లేఅవుట్ అభివృద్ధి చేసి.. అందులోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించే ఆలోచనలు చేస్తున్నారు. మరోవైపు ఒకే చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రభుత్వం సేకరించిన భూములు ఏకీకృతం అవుతాయని, అంతర్జాతీయ విమానాశ్రయం,

## పేద పిల్లలకు 100 యాపిల్స్ పండ్లు పంపిణీ.

రాహుల్ సామాజిక సేవా సంస్థ వితరణ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 20.** పాలకొల్లులోని రాహుల్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సత్య సాయి ( లెప్రసీ) కాలనీ నందు గల పేదల కుటుంబాలకు చెందిన పిల్లలకు 100 యాపిల్స్ పండ్లను కమలా పండ్లను రాహుల్ సామాజిక సేవా సంస్థ అద్యక్షులు, వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడుతో కలిసి పంపిణీ చేశారు. రాహుల్ సామాజిక సేవా సంస్థ తమ పిల్లలకు పండ్లు పంపిణీ చెయ్యటం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఎస్ సి మోర్చా జిల్లా సెక్రటరీగా ములకలపల్లి నరసింహరావు




**వేలేరుపాడు: 20 జనవరి వేలేరుపాడు: జనం రిపోర్టర్ (శివరామ్) :** ఏలూరు జిల్లా బీజేపీ పార్టీ ఎస్ సి మోర్చా అధ్యక్షులు బుర్రి. శ్రీఖార్ ఆధ్వర్యంలో పలు మండలాల నుం డి ఆయా నియోజకవర్గాల నుండి ఏలూరు జిల్లా బీజేపీ పార్టీ ఎస్ సి మోర్చా నాయకు లుగా ప్రకటించడం జరిగినది. ఇందు లో భాగంగా పోలవరం నియోజకవర్గం నుండి వేలేరుపాడు మండలం నుండి గతం లో వేలేరుపాడు బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు గా పని చేసిన ములకలపల్లి. నరసింహరావుని బీజేపీ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి, ఆయన ఎస్ సి సామజకవర్గం కావటం తో ఆయనను పోలవరం నియోజకవర్గం నుండి ఏలూరు జిల్లా బీజేపీ పార్టీ ఎస్ సి మోర్చా సెక్రటరీగా నియమించటం జరిగిన దని ఏలూరు జిల్లా బీజేపీ పార్టీ ఎస్ సి మోర్చా అధ్యక్షులు బుర్రి. శ్రీఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఏలూరు జిల్లా బీజేపీ పార్టీ ఎస్ సి మోర్చా సెక్రటరీ గా నియమించినందుకు జిల్లా ఎస్ సి మోర్చా అధ్యక్షులు బుర్రి. శ్రీఖర్ అదేవిదంగా ఏలూరు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి,విక్రమ్ కిషోర్ కు ఇరువు రుకు నూతనముగా నియమితులు అయిన ఎస్ సి మోర్చా సెక్రటరీ ములకలపల్లి. నరసింహారావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్ సి సామాజక వర్గం తో కలుపుకొని బీజేపీ పార్టీనిమరింత బలోపేతం అయ్యేలా పని చేస్తాను అని అన్నారు.

## మారాయిగూడెంలో సమ్మక్క-- సారక్క జాతరకు ఏర్పాట్లు పూర్తి

ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు వేడుకలు

సరిహద్దు రాష్ట్రాల నుంచి పోటెత్తనున్న భక్తులు





**ఎటపాక,జనవరి 20,ప్రజాజ్యోతి:** ఆంధ్ర--తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో భక్తిశ్రద్ధలకు నిలయమైన ఆదివాసీల అతిపెద్ద పండుగ 'సమ్మక్క-సారక్క' జాతరకు ముహూర్తం ఖరారైంది. దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెంలో రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ ప్రతిష్టాత్మక జాతర, వచ్చే నెల ఫిబ్రవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనుంది.వన దేవతల కొలువుదీరే ఈ జాతర ఐదు రోజుల పాటు వివిధ ఘట్టాలతో సాగనుంది:ఫిబ్రవరి 3 (మంగళవారం): 'మండ మేలుగుట' కార్యక్రమంతో జాతర ఉత్సవాలు అధికారికంగా ప్రారంభమవుతాయి.ఫిబ్రవరి 4 (బుధవారం): రాత్రి 10 గంటల సమయంలో దేవత నిశానులు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య సారలమ్మ గుడికి చేరుకుంటాయి. ఫిబ్రవరి 5 (గురువారం): ప్రధానమైన 'నిండు జాతర' నిర్వహిస్తారు.మధ్యాహ్నం 12 గంటలకు వనదేవత గుడికి చేరుకుంటారు.అదేరోజు సాయంత్రం 4 గంటలకు తల్లి దేవత గుట్ట నుంచి గుడికి తరలివస్తారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, దేవర బాలలు సోడి శాంతమ్మ, అచ్చమ్మ మాట్లాడుతూ.. ఆదివాసీ సంస్కృతిని, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ జాతరకు కేవలం తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా, పొరుగున ఉన్న ఛత్తీస్?గఢ్ నుండి కూడా వేలాదిగా భక్తులు తరలివస్తారని వివరించారు.భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ వేడుకను వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## గత ప్రభుత్వంలో మూతబడిన ప్రభుత్వ పాఠశాల కబ్జాకు గురి కాకుండా పునః ప్రారంభించాలి పిడిఎస్ యు



**గుంతకల్లు జనవరి 20 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని రాయల్ సర్కిల్ నందు ఉన్న బలిజ కళ్యాణమండపం వెనకాల ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల గత వైకాపా ప్రభుత్వంలో మూతబడిన ప్రభుత్వ పాఠశాల కబ్జాకు గురి కాకుండా పునః ప్రారంభించాల ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడి.ఎస్. యు) ఆధ్వర్యంలో తాసిల్దార్ రమాదేవికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్ర మం ఉద్దేశించి పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని స్థానిక రాయల్ సర్కిల్ నందు ఉన్న బలిజ కళ్యాణ మండపం వెన కాల ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను గత వైకాపా ప్రభుత్వంలో మూసి వేయడం జరిగింది.అదేవిధంగా అక్కడ ఉన్నటువంటి ఎంతోమంది పేద విద్యార్థులకు అనుకూ లంగా 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువును అభ్యసించే సమయంలో గత ప్రభుత్వ పాఠశాలను మూసి వేయడం జరిగింది. ఎంతోమంది విద్యా ర్థులు విద్యను అభ్యసించ కుండా దూరమైన పరిస్థితి అదేవిధంగా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఉన్నంత పాఠశాల నందు పేద విద్యార్థులు సంఖ్య పెరగడం వల్ల కూర్చోవ డానికి రూములు కూడా సరిగ్గా లేవు, అంతేకాకుండా చాలామంది పేద విద్యార్థులు సీట్లు ఖాళీ లేవని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదవడానికి వెళ్తున్నారు. అందువలన మీరు పేద విద్యార్థుల పట్ల దయవుంచి అక్కడ ఉన్నటు వంటి ప్రభు త్వ పాఠశాలను తక్షణమే పునః ప్రారంభించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉన్నంత పాఠశాల కు 9వ తరగతి 10వ తరగతి విద్యార్థులను ఇక్కడికి ప్రమోట్ చేసే విధంగా చూడాల ని పి.డి. ఎస్. యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రాజేష్, పవన్, జగన్, సాయి, పవన్ వైభవ్, ప్రభ, ప్రదీప్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## హైదరాబాదులో జరిగే 14వ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**బద్వేల్ జనవరి 20 (ప్రజా జ్యోతి న్యూస్) :** మంగళవారం నాడు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం బద్వేల్ కమిటీ ఆధ్వర్యంలో 14 వ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం హైదరాబాదులో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా ఐద్వా మహిళా సంఘం బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షురాలు మోక్షమ్మ, బాలమ్మ మాట్లాడుతూ మహిళల సమాన హక్కులు విద్య బాల్య వివాహాలని నిషేధం, ఆస్తి హక్కు చట్టం వరకట్న వేధింపుల నిరోధానికి ఐపిసి 498 సెక్షన్ కేంద్ర రాష్ట్ర మహిళా కమిషన్లు గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు తదితరాల కోసం మహోత్తర మైన పోరాటాలు ఐద్వా మహిళా సంఘం చేసిందని, రాష్ట్రంలో చీఫ్ లిక్కర్ ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ దానిని నిలువరించడంతోపాటు లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పని వారిని సంఘటితపరిచి ఇంటి పని వారి సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి పని హక్కు ఆహార భద్రత మద్యం ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం తదితర అంశాలపై వేలాదిమంది మహిళలను కూడగట్టి హక్కులను సాధించుకుంది నేడు అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభ పాతాలు చాటుతూ కాదేదీ మాకనర్హం అంటూ కదం తొక్కుతున్నారు అయితే ఇది నాణ్యానికి ఒకవైపు మాత్రమే రెండో వైపు చూస్తే మహిళలపై పెరుగుతున్న హింస అభద్రత నిరుద్యోగం తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి విద్య వైద్యం ప్రజల అందరికీ అందుబాటులో లేకపోవడం పెరుగుతున్న నిత్యవసర ధరలు వారి సమస్యల సుడిగుండంలోకి నెట్టివేస్తున్నాయి మహిళలను మళ్లీ నాలుగు గోడలకు పరిమితం కాకుండా కేంద్ర ప్రభుత్వం తిరోగమన విధానాలు ముందుకు తెస్తున్నది కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ 10 ఏళ్లకాలంలో మహిళలు మైనార్టీలు దళితులు అట్టడుగు వర్గాలకు భద్రత కరువైంది దేశ నలుమూలల నుండి ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను ప్రకటిస్తూ దిక్కార స్వరాలు పెరుగుతున్నాయి తమకోసం బిడ్డల పెంపకం కోసమే కాదు కుటుంబాలను రక్షించుకోవడం అవసరమని గుర్తిస్తున్న తల్లులు వీధుల్లేక వస్తున్నారు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిగర్తిస్తున్నారు మహిళలపై పెరుగుతున్న వేధింపులు అత్యాచారాలు హింస సమాజాన్ని సవాల్ చేస్తున్నాయి మేజర్లైన యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కాలరాస్తూ కుల దురాహంకార హత్యలు పెరుగు తున్నాయి పేదరికం ఆశ్రయం చేసుకొని . పేదల నడ్డి విరుస్తు న్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయి. లక్షల సంఖ్యలో ఉన్న డాక్రా మహిళల సమస్యలు నిత్యా నూతనంగా ఉన్నాయి మీడియాలో స్త్రీలను అసభ్యంగా అశ్లీలంగా చిత్రీకరించడంతోపాటు అందాల పోటీల పేరుతో ఆమెను మార్కెట్ సరుకుగా దిగజారుస్తున్నారు. భారతీయ సమాజంలో స్త్రీలు బాలికల పైన హింస అత్యాచారాలు జరగకుండా ఉండాలంటే కఠినమైన చట్టాలతో పాటు సామాజిక వ్యవస్థలో మార్పు రావాలి. నయాఉదారవాదం పెంచి పోషిస్తున్న వినుమయ సంస్కృతిపై యుద్ధం చేయాలి అందుకే హైదరాబాదులో జరిగే 14వ జాతీయ మహాసభల సందర్భంగా మహిళల స్వేచ్ఛ సమానత్వం, ఉపాధి, అధిక ధరలు ఆడపిల్లల బృన హత్యలు పెరుగుతున్న హింస అనిచివేతకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు బాలికలను చైతన్యవంతం చేస్తూ సెమినార్లు సదస్సులు చర్చాగ్రస్తులు ఫోటో ఎగ్జిబిషన్లు కళాజాతల నిర్వహణకు సమాప్తం అవుతుంది.ఈ సందర్భంగా మహిళా ఉద్యమాన్ని మరింత బలోపితం చేసేందుకు పెద్దలు అభ్యుదయవాదులు శ్రేయోభిలాషులు సోదర ప్రజానికం అందరూ వచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. సామ్రాజ్యవాధాన్ని వ్యతిరేకిద్దాం అనువాదాన్ని తిప్పికొడదాం మహిళల హక్కుల కోసం ముందుకు సాగుదాం అనువాదాన్ని తిప్పికొడదాం . ఈ 14వ మహాసభలకు ఐద్వా ఆలిండియా ప్యా ట్రన్ బృందాకారత్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి టీచర్ మరియం దావాలే కోశాధికారి పుణ్యవతి ఉపాధ్యక్షురాలు సుందర రామన్ హాజరవుతున్నారు. ఐద్వా మహిళా నాయకురాలు మస్తాన్ బి, రత్తమ్మ, రోషమ్మ లక్షుమ్మ రామలక్ష్మమ్మ ఐద్వా పట్టణగౌరవ అధ్యక్షులు కే శ్రీనివాసులు కెవిపిఎస్ నాయకులు రాయప్ప వృత్తిదారుల సంఘం నాయకులు శ్రీను సుబ్బరాయుడు విభిన్న ప్రతిభావంతుల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు ఆటో యూనియన్ నాయకులు రమణ పాల్గొన్నారు.

## బాధితురాలికి అండగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి

రూ.25 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**ఎటపాక,జనవరి 20 ,ప్రజాజ్యోతి:** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులకు అండగా ఉంటామని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ నిరూపించారు. పోలవరం జిల్లా ,ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని బూరుగువాయి తండాకు చెందిన బానోత్ లీల అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయాన్ని గమనించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా,ఆమె తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 25 వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు.మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య ఆధ్వర్యంలో బాధితురాలు బానోత్ లీల కుటుంబ సభ్యులకు ఈ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా లీల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ..తమ కష్ట సమయంలో అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ లక్ష్మీపురం పంచాయతీ కమిటీకి, తక్షణమే సాయం అందించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తమ కుటుంబం పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని వారు భావోద్వేగంతో పేర్కొన్నారు.ముందుగా లక్ష్మీపురం టీడీపీ నాయకులు కణితి మధు, ఉండేటి రమేష్?లు బాధితురాలి పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించి సాయం అందేలా కృషి చేశారు. ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు ముందుండాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉండేటి రమేష్, నాయకులు కణితి మధు, ఉండేటి వెంకన్న, బోడా సీత, తేజావత్ బిక్షం, బానోత్ మురళి, చంటి, బోడ లింగయ్య, బాదావత్ స్వామి, గుగులోత్ శీను తదితరులు పాల్గొన్నారు.

## స్మశానానికి దారి ఏర్పాటు చేస్తాం ప్రజలు అధైర్య పడవద్దు - రవీంద్రారెడ్డి



**బద్వేల్ జనవరి 20 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం మిద్దెల ఎస్సీ కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నారు. వారిలో ఎవరైనా మరణిస్తే పంట పొలాల గట్టుమీద, నీటి గుంటల మీద వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని సోమవారం కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేయడం తో పలు వార్త కథనాలు వచ్చాయి. ఈ విషయంపై టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి మండల తాసిల్దార్ వెంకటసుబ్బయ్య తో కలసి స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించారు.ఎవరైనా మరణిస్తే ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఆయనకు విన్నవించుకున్నారు. ఎవరు అధైర్య పడవద్దని సంబంధిత అధికారులతో చర్చించి మీ సమస్యను పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్మశానానికి వెళ్లే దారి గురించి విచారణ చేపట్టి వేగంగా తమకు నివేదిక అందిస్తే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తామని అధికారులకు తెలిపారు. వెంటనే స్పందించి స్మశాన సమస్యను తెలుసుకునేందుకు స్వయంగా ప్రజల వద్దకు వచ్చిన రవీంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన తోపాటు ఆర అమర్నాథ్ రెడ్డి, వీఆర్వో,సర్వేయర్,టీడీపీ నాయకులు పోలిరెడ్డి,ఉన్నారు.

## గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను 60 సం,, వయసు వరకు కొనసాగించాలి.

పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలోనిరసన



**గుంతకల్లు జనవరి 20 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులను 60 సం,, వయసు వరకు కొనసాగించా లి. పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియ జేసి ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు మాట్లాడుతూ గుంతకల్లు ప్రభుత్వ ఆసుప త్రిలో గత 30 సంవత్సరాల నుండి కనీసం 300 రూపాయ ల నుండి జీతం తీసుకుని పనిచేయడం జరిగింది.కానీ ఇప్పుడు కొత్తగా ఆర్డర్ ఆఫీస్ వచ్చాయని కొత్త ఏజెన్సీ వాళ్ళు 50 సంవత్సరాలు పైబడిన వారు ఇంటికి వెళ్లిపోం డి అని చెప్పడం చాలా అన్యా యం దీన్ని సీఐటీయూగా పూర్తిగా ఖండిస్తున్నాం. పని చేస్తున్న కార్మికులకు 60 సంవత్సరాలు వయసు వరకు కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం. రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని రాష్ట్రంలోనే అతిపెద్దగా పండుగ అయిన సంక్రాంతి పండుగ పూటు కూడా జీతాలు లేక పస్తులు ఉన్న పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి దుర్భాగ్యం మరి ఎవరికి రాకూడదని వెంటనే వాళ్ళకి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కనీస వేతనం 26 వేల రూపా యలు ఇవ్వాలని. హాస్పిటల్ గతం కంటే ఇప్పుడు విస్తీర్ణం పెరిగి కొత్త హాస్పిటల్ ఏర్పడిం ది బెడ్లు కూడా పెరిగాయి కానీ కార్మిక సంఖ్య మాత్రం పెంచ డం లేదు ఉన్న మంది కార్మి కులతోనే పని చేయిస్తూ వారు మానసికంగా, అనారోగ్యానికి గురి కావడం జరుగుతుంది వెంటనే కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు జగదీష్, రాజు, అంజి, ప్రమీల, సుజాత, మరియమ్మ, కనయ్య తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని కాపాడుకుందాం!

సి.పి.ఎం,పార్టీ మండల కమిటీ పిలుపు!



**వి.ఆర్.పురం ,జనవరి 20(ప్రజా జ్యోతి)** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయకుండా,దానిని కాపాడుకోవాల్సిన బాధ్యతఅందరిపై ఉందని,సి.పి.ఎం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు,జిల్లా నాయకులు సోయం చిన్నబాబు,మండల కార్య దర్శి పులి సంతోష్ కుమార్ ,సూచించారు.మంగళవారం,మండలకేంద్రంలో రామవరం పంచా యతీలోని నిర్వహించిన పార్టీ మండలకమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం" అనే అంశంపై రూపొందించిన పోస్టర్ను నాయకులు ఆవిష్కరించారు.సమావేశంముఖ్యాంశాలునిధులకోతపై ఆందోళన,కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకానికి బడ్జెట్?లో నిధులు తగ్గించడం వల్ల పేదలబతుకులుభార మవుతున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.కూలీల హక్కులు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు చేతినిండా పనికల్పించే ఈపథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.బకాయిల చెల్లింపు పెండింగ్?లో ఉన్న ఉపాధి హామీ కూలీ డబ్బులను వెంటనే విడుదల చేయాలని,పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు.ప్రజా ఉద్యమంపథకమనుగడ కోసం,కూలీల హక్కులరక్షణకోసం సి.పి.ఎం,పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన చైతన్యం తీసుకువస్తామని వారు స్పష్టం చేశారు.ఉపాధి హామీ రక్షణకోసం ప్రతిఒక్కరూ గళం విప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు వడ్లాది రమేష్,పులి బుజ్జి,మండల నాయకులు గుండెపోడి లక్ష్మణరావు,కమ్మచిచ్చు సత్యనారాయణ,నాగరాజు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే జనరల్ మేనేజర్ కి వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు

## డోన్ లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ను నిలుపుదల చేయాలి

## డోన్ లో లిఫ్ట్,ర్యాంప్, ఎస్కలేటర్ సౌకర్యం, ఏర్పాటు చేయాలి





**డోన్ ప్రజా జ్యోతి:** సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ నంద్యాల జిల్లా డోన్ లో రైల్వే స్టేషన్ సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, న్యాయవాది డాక్టర్ గార్లపాటి మద్దులేటీ స్వామి, ఆధ్వర్యంలో ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది.నంద్యాల జిల్లాలో అనేక రైల్వే స్టేషన్ లలో అనేక రకాల సమస్యలు ఉన్నాయని అందులో ప్రదానంగా గుంతకల్ రైల్వే డివిజన్ లో డోన్ రైల్వే జంక్షన్ అతి పెద్దది, అయితే ఇక్కడ నుంచి ఢిల్లీ వరకు అనేక మంది పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు, ఉన్నత ఉద్యోగస్థులు ప్రయాణం చేస్తూ ఉంటారు. కావున వందే భారత్ ట్రైన్ డోన్ లో ఆపాలని,పరిసర ప్రాంతాల ప్రయాణీకులకు సీనియర్ సిటిజన్లు, మహిళలు మరియు వికలాంగుల ప్రయాణీకులకు సౌకర్యం కొరకు రైల్వే స్టేషన్?లో లిఫ్ట్, ర్యాంప్, ఎస్కలేటర్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వీటితో పాటు, నిత్యం ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతూ అనేక అవస్థలు పడుతూ ప్రమాదాలకు కారణం అవుతు ఇబ్బంది పడుతున్న ప్రజల అవసరం నిమిత్తం డోన్ కర్నూల్ గేట్ల దగ్గర ఒక అండర్ పాస్ బ్రిడ్జి ని మరియు అనేక గ్రామాలకు వెళ్ళడానికి దొరపల్లి దగ్గర సర్వీస్ రోడ్ లకు అనుమతి ఇస్తూ అక్కడే ఒక రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి ని, నిర్మించాలని, కర్నూల్, నంద్యాల జిల్లాలో అనేక రైల్వే స్టేషన్లలో ప్లాట్ ఫారం పై గ్రానైట్ పాలిష్ బండలు నిబంధనలకు విరుద్ధంగా వేయడం వల్ల అనేకమంది చిన్న పిల్లలు, వృద్ధులు, వికలాంగులు జారీ క్రింద పడి ప్రమాదానికి గురి అవుతున్నారు, మరియు రైల్వే స్టేషన్ వెలుపల నూతనంగా ఒక తారు రోడ్ వేసారు.అది నాసి రకంతో వేసారు, కావున దానిని క్వాలిటీ కంట్రోల్ తో పరిశీలించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, గుంతకల్లు నుంచి నంద్యాల కువెళ్లే రైలు డోన్ లో ఉదయం 8 గంటలకు చేరు కొనే విధంగా మరొక పాసింజర్ రైలు ను నడపాలని, కర్నూల్ వరకు వచ్చే తుంగభద్ర ఎక్స్ ప్రెస్ రైల్ ను డోన్ వరకు పొడింగించాలని, రైల్ నెంబర్ 17227/28 ను ప్రతి రైల్వే స్టేషన్ లో ఆపాలని, డోన్, నంద్యాల రైల్వే స్టేషన్ లు అతిపెద్ద జంక్షన్ కలిగి ప్రయాణికుల రద్దీ ఎక్కువ వీరి సౌకర్యం నిమిత్తం రిటైరింగ్ రూంలు, డార్మెటరీ సౌకర్యం కల్పించాలని, మల్కాపురం రైల్వే స్టేషన్ లో మైనింగ్ ఎక్కువ ఇక్కడ అనేక రకాల గూడ్స్ రైలు వచ్చి లోడింగ్ జరగడం వాళ్ళ వలసల గ్రామానికి, బ్యాంకు, స్కూల్ పోవడానికి చాలా ఇబ్బంది ఉన్నది అందుకు ఈ స్టేషన్ లో ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి వేయాలనే డిమాండ్ తో కాంగ్రెస్ పార్టీ ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ అంశాలకు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు డిసిసి ఉపాధ్యక్షులు ఉన్నిగొర్ల జనార్దన్, డిసిసి ప్రధాన కార్యదర్శి వడ్డే రాజశేఖర్,నాయకులు సుమన్, మోహన్, నవీన్ లు పాల్గొన్నారు.

# బంగారు నాణ్యతను యాప్ ద్వారా పరిశీలించుకోవాలి



ప్రసాద్ గౌడ్

**డోన్ ప్రజా జ్యోతి :** వినియోగదారులు తాము కొనుగోలు చేసే బంగారు మరియు ఇతర వస్తువుల నాణ్యతను బిఐఎస్ యాప్ ద్వారా స్వయంగా పరిశీలించుకోవాలని డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ సూచించారు. డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం ఏఈ నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన వాల్ పోస్టర్లను కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం వినియోగదారులకు అనేక హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసి నష్టపోయినప్పుడు న్యాయవాదులతో సంబంధం లేకుండా, నేరుగా ఆన్?లైన్ ద్వారా రాష్ట్ర మరియు జాతీయ స్థాయి కన్స్యూమర్ ఫోరమ్?లలో ఫిర్యాదు చేసి న్యాయం పొందవచ్చని ఆయన వివరించారు.జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ సభ్యులు ఏఈ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సంస్థ ప్రవేశపెట్టిన బిఐఎస్ యాప్?ను ప్రతి ఒక్కరూ తమ మొబైల్?లో డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన బంగారు వస్తువులపై ఉన్న హెచ్.యు.ఐ.డి నంబర్?ను యాప్?లో నమోదు చేస్తే ఆ వస్తువు నాణ్యత, స్వచ్ఛత వివరాలు వెంటనే తెలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు పొందాలని ఆయన సూచించారు.అనంతరం వినియోగదారుల హక్కులపై ముద్రించిన కరపత్రాలను అతిథులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. రఘు, అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్, ఆర్ పి ఐ పార్టీ నాయకులు భూమా నాగన్న, హుస్సేన్ అప్ప, సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీ, సంకల్ప రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు మధుశేఖర్, వెల్దుర్తి మండల వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు కాల్వ ఓం నారాయణ, రిటైర్డ్ హెడ్మాస్టర్ లక్ష్మీ దేవమ్మ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మురళిరాజు




**కాకినాడ జిల్లా జనవరి 20( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో మడికి రమణ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలుకి ఆపరేషన్ చేయించుకున్నారు రమణని పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు మరియు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈకార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు ,కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,తూపాటి బాబ్జి ,యాళ్ల ఏసు ,జువ్వల మునలయ్య ,రాపా అప్పన ,దడాల నాగభూషణం , భాస్కర్ ,బత్తిన అబ్బులు , గుబ్బల కుమార్ ,కూలకపూడి బుల్లబ్బాయి ,దడాల అప్పారావు ,కుడుముల శ్రీను ,నానిపల్లి వెంకన్న ,మడికి హరి గారు,మడికి వారి కుటుంబ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# కంది రైతులను దగా చేస్తున్న మార్కెట్ ఏజెన్సీ దళారులు

### ఒక కింటానికి 4 కేజీలు అధికంగా తూకాలు వేస్తున్న మేనేజ్మెంట్ ఇంచార్జ్

### చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మార్కెట్ యార్డ్ సిబ్బంది

### రైతు భరోసా కేంద్రాల్లో నే అధికారుల చేత కొనుగోలు చేయాలని

### వైకాపా రైతు విభాగం అధ్యక్షులు బాబురావు యాదవ్



**గుంతకల్లు జనవరి 20 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మార్కెట్ యార్డ్ లో జనవరి 9వ తారీకు రైతులతో కందులు కొనుగోలు చేస్తామని రైతుల దగ్గర నుంచి కందులు మార్కెట్ యాడికి తెప్పించుకొని నాలుగైదు రోజు లు ఉన్న తూకాలు పట్టక రైతులు నిద్రాహారాలు లేకుండా పడిగాపులు కాస్తున్నా రైతులని పట్టించుకోకుండా మార్కెట్ యార్డ్ ఏజెన్సీ దళారులు కంది రైతులను పట్టించుకోవడం లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం రైతు విభాగ అధ్యక్షులు ఆర్ ఎన్. బాబురావు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూజనవరి 9 తారీకు తూకాలు పట్టిన కందులు కూడా ఇంత వరకు మిల్లర్ కు పంపికుండా ఇక్కడే స్టాక్ ఏర్పాటు చేశారు. కందుల స్టాకు చూసి ప్రభు త్వం డబ్బు చెల్లిస్తుందో లేదో అని రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నామని,రైతుల నుంచి కింటంకు 105 కేజీలు గా తూకం వేస్తున్నారు.గత ప్రభుత్వంలో ఇలాంటి తూకా లు ఎప్పుడు జరగలేదు, ఎప్పు డైనా కూడా 101 కేజీతోన రైతుల నుంచి కొనేవాళ్లు ఈ రోజు మార్కెట్ యార్డ్ ఏజెన్సీ దళార్లు కలిసి రైతులని 4 కేజీ లు అధికంగా తూకాలు తీసు కుంటున్నారు. మార్కెట్ యార్డ్ సిబ్బంది ఇది చూసినా చూడ నట్లు వ్యవహరిస్తున్నారు. వ్యాపారస్తులకు సహకరిస్తున్నారు. ఈ అక్రమాన్ని అరికట్టి గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసాల్లోనే రైతులు కందులను కొనుగోలు చేసే విధంగా ఏర్పాటు చేయాలని, ఈ దళారుల చేత కందులు కొనుగోలు వ్యవస్థ రద్దుచేసి, అధికారుల చేత కొనుగోలు చేసి రైతులకి న్యాయం చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని అర్ యన్ బాబురావు యాదవ్ డిమాండ్ చేశారు.

# అమరావతి తెలుగు వారి దేశం గా ఏర్పాటు చేస్తున్నారా.

### వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ



**పాలకొల్లు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జనవరి 20.** అమరావతి కి ప్రత్యేక చట్టం, అమరావతి కి స్వయం ప్రతిపత్తి, అమరావతికి ప్రత్యేక పన్నుల విధానం, అమరావతి కొరకు రాజ్యాంగ సవరణ చేయడం వంటివి చూస్తుంటే ఆంధ్ర నుండి అమరావతి ప్రత్యేక తెలుగువారి దేశంగా ఏర్పాటు చేస్తున్నారా అని అనిపిస్తున్నదని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అదినేత చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న మరో స్వార్ధపు ఆలోచన అని అనిపిస్తున్నదని అయన పేర్కొన్నారు. పి పి పి దిశగా అమరావతి అని వార్తలు వస్తున్నాయనిరాష్ట్ర రాజధాని అమరావతి నగరం పి పి పి దిశగా అడుగులు వేస్తోందని స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా నిబంధనలు రూపొందిస్తున్నారని తెలుస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు ఏ విధముగా కావాలంటే ఆవిధముగా తనకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చేసుకుంటున్నారు అనిపిస్తున్నదన్నారు. లేకుంటే అమరావతికి ఇండియాలో ఉండే చట్టాలు,ఆంధ్రలో ఉండే నియమాలు వర్తించ కుండా ఈ పనులు ఏమిటి అని ఆయన అన్నారు. ఇలాంటి ఆలోచనలు ఉన్నప్పుడు అమరావతి ని ఆంధ్రుల రాజధాని అని చంద్రబాబు ఎందుకు అంటున్నారని జోగాడ ఉమామహేశ్వరరావు ఆ ప్రకటనలో ప్రశ్నించారు.

# మాలధార శివ స్వాములకు నైట్ భిక్ష కిషోర్ ఇంట్లో జరిపించడం అయినది




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** అనంతపురం జిల్లా పామిడి పట్టణం బైపాస్ రోడ్డు దగ్గర దత్తాత్రేయ గుడి దగ్గర కిషోర్ స్వామి స్వామి ఇంటి వద్దన శివ స్వాములకు నైట్ భిక్ష ఘనంగా జరిపించడం జరిగినది వారు వారి కుటుంబ సభ్యులు శివ స్వాములకు భిక్ష కార్యక్రమం చేయడంలో చాలా సంతోషించారు వారు వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శివ పార్వతులు..కృపా కటాక్షాలు వాళ్ల కుటుంబ సభ్యులకు కలగాలని ఆ పరమేశ్వరుడుఅండగా ఉండాలని మాలధారులు కోరడమైనది.

# ఘనంగా వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాలు




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 20 :** ఆళ్లగడ్డ లోని నాలుగు రోడ్ల సర్కిల్ నందు మంగళవారం సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన బ్రాహ్మణులు ఘనంగానిర్వ హించారు.అనంతరం ఆయన చిత్రపటానికి నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు గురు స్వామి ఆధ్వర్యంలో సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాయి ద్య కళాకారుల సంఘం అధ్యక్షులు పెద్ద బాల నరసింహులు బృందం మరియు నాయి బ్రా హ్మణ సంఘ నాయకులు నాగేశ్వరరావు,చంద్ర మధు, సుబ్బరాయుడు ఆదినారాయణ పాల్గొన్నారు.

# కోట్ల విన్నపాన్ని స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్



**డోన్ ప్రజా జ్యోతి :** రైల్వే స్టేషన్ను జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డోన్ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే స్టేషన్?కు సంబంధించిన పలు అంశాలపై డోన్ ఎమ్మెల్యే గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి జీఎంను కలిసి అభ్యర్థనలు సమర్పించారు.పాతపేట రామాలయం సమీపంలో గతంలో మంజూరైన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించాలన్న అంశంతో పాటు, పాతపేట పూల మార్కెట్ దగ్గర రైల్వే గేట్ల వద్ద ఉన్న ప్రస్తుత ఫ్లైఓవర్?కు అనుసంధానంగా పాత హాస్పిటల్ వైపు మరో ఫ్లైఓవర్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే డోన్ పట్టణంలో బేతంచర్ల సర్కిల్ సమీపంలో బేతంచర్ల వైపు వెళ్లే రోడ్డులో రైల్వే అధికారులు నిర్మించిన కాంపౌండ్ వాల్ కారణంగా రోడ్డు ఇరుకుగా మారిన నేపథ్యంలో, రైల్వే స్థలంలో నుంచి పది అడుగుల వెడల్పు రోడ్డుకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.దొరపల్లె ప్రాంతంలో సర్వీస్ రోడ్డుకు అనుమతి ఇవ్వాలని, ఉదయం 6:30 గంటలకు డోన్ నుంచి నంద్యాలకు వెళ్లే గుంటూరు ఎక్స్?ప్రెస్ రైలు నాలుగో ప్లాట్?ఫామ్ నుంచి ప్రారంభమవడం వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కాబట్టి ఒకటి, రెండు లేదా మూడు ప్లాట్?ఫామ్?లలో ఏదైనా ఒకటిలో ఆ రైలు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదనంగా, ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్?లు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం, అదనపు టికెట్ కౌంటర్ ప్రారంభించడం, కర్ణాటక సంపర్క్ క్రాంతి ఎక్స్?ప్రెస్?కు డోన్?లో స్టాపింగ్ కల్పించడం, ఇతర రైళ్లకు కూడా డోన్?లో నిలుపుదల ఏర్పాటు చేయడం, అలాగే బేతంచర్ల రైల్వే స్టేషన్?లో ప్రశాంతి మరియు అమరావతి ఎక్స్?ప్రెస్ రైళ్లకు స్టాపింగ్ ఇవ్వాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు.ఈ అన్ని విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని జనరల్ మేనేజర్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి కి హామీ ఇచ్చారు.

# మీ కోసం!...అద్భుతమైన అవకాశం




**వి.ఆర్.పురం,జనవరి20(ప్రజాజ్యోతి)**మీకోసం అద్భుతమైన అవకాశం అందరికీ అందుబాటులో రేఖపల్లి సచివాలయంలో నిరంతర ప్రక్రియ,ఆధార్ అప్డేట్ జరుగుతుంది.ప్రతీఒక్కరూ ఈఅవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.ఆధార్ సెంటర్ లో టెక్నీకల్ విభాగంలో వేటకాని సురేష్,నిరంతరం ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేస్తున్నారు.ఈ సేవలు అందరూ ఉపయోగించుకోవాలని వేటకాని సురేష్ కోరారు.

# ఉప్పు కాలువ నీటితో అన్న క్యాంటీన్ నిర్మాణం




**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం శాఖల మధ్య సమన్వయ లోపంతో....అధికారులు అలస్వత్వంతో... కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంతో . నాణ్యత ప్రమాణాలకు తూట్లు పొడుస్తున్న సంగతి వెలుగులోకి వచ్చింది.మండల కేంద్రమైన కాట్రేనికోన ఓల్డ్ అయినాపురం వంతెన వద్ద నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ పనులు ఉప్పు కాలువ నీటితో నిర్మాణం చెయ్యడంతో పలువురు విమర్శలకు దారి తీస్తున్నారు,కూటమి నాయకులు ఐకృత లోపంతో కాంట్రాక్టర్ ఇష్టరాజ్యంగా పనిచేస్తున్నారని పలువురు మండి పడుతున్నారు,నాణ్యత ప్రమాణాలనుపా టించన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కాట్రేనికోన ప్రజలు ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నరు



## రాబోవు పంచాయతీ ఎలక్షన్లలో పామిడి మేజర్ పంచాయతీని ఎస్సీలకు కేటాయించాలి:



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:** ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పామిడి సాకే ఓబులేసు సోమవారం అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం నందు అనంతపురం జిల్లా కలెక్టర్ కి.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, జిల్లాలో, గ్రామపంచాయతీలకు జరగబోయే ఎన్నికలకు సంబంధించి పామిడి మండలంలోని పామిడి మేజర్ పంచాయతీని 2011 జనాభా లెక్కల ఆధారం చేసుకుని ఎస్సీలకు కేటాయించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పామిడి సాకే ఓబులేసు వినతి పత్రం సమర్పించారు.స్వాతంత్రం వచ్చి దాదాపుగా78 సంవత్సరాలు గడిచిందని ఇప్పటికైనా పామిడి మేజర్ పంచాయితీ స్థానాన్ని జరగబోవు గ్రామీణ స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఎస్సీలకు కేటాయించి సామాజిక న్యాయాన్ని పెంపొందించాలన్నారు. పామిడి పంచాయతీలోని ఎస్సీ ఎస్టీల జనాభా నిష్పత్తి మరియు అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించడంలో భాగంగా జరగబోవు పామిడి గ్రామీణ స్థానిక సంస్థలలో సర్పంచ్ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించి సామాజిక న్యాయాన్ని పెంపొందించాలన్నారు.
ఈ కార్యక్రమంలో పలువురు ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాపాక గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామంలో సుమారు 3 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు ,కాలువా నిర్మాణాలను చేపట్టారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే రవికుమార్ చొరవతో ముమ్మరంగా చర్యలు చేపడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా స్తానిక ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొంచాడ గొల్లయ్య , చింత శ్రీను ,పట్నాన పారం నాయుడు , జమానా అప్పలనాయుడు , చింత చిన్నయ్య , బూరాడ గణపతి పాల్గొన్నారు.

## నువ్వుల పంటలో దిగుబడులు పెంచడానికి శిక్షణ కార్యక్రమం.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 20 :** రుద్రవరం మండల కేంద్రంరుద్రవరం లో మండల వ్యవసాయ అధికారి జి. సుమతి ఆధ్వర్యంలో నువ్వుల పంటలో దిగుబడులు పెంచడానికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ సుజాతమ్మ మరియు డాక్టర్ సతీష్ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాతమ్మ మాట్లాడుతూ నూనె గింజల పంటలు దిగుడులు పెంచడం కోసము షెడ్యూల్ కులాల ఉపప్రణాళికలో భాగంగా పలు గ్రామాల రైతులకు ఒక్కొక్క రైతుకు రెండు కేజీల చొప్పున 10మంది రైతులకు విత్తనాలుఉచితంగా పంపిణీ చేయడం జరిగినది .నువ్వుల పంటలో విత్తన శుద్ధి సమగ్ర యాజమాన్య పద్ధతులు దిగుబడి ఏ విధంగా పెంచాలనే సలహాలు సూచనలు రైతులకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల టిడిపి మండల నాయకులు పోలా గురుమూర్తి,అల్లాడి శేఖర్ విస్తరణ అధికారులు రాజు ఫహీమతబస్సుమ్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు వాసవి భవాని గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన ఉప్పలపాడు శ్రీనివాసులరెడ్డి



**జనవరి 20 వీసీ పుల్లయ్య జమ్మలమడుగు :** జమ్మలమడుగు మండలం ఎస్. ఉప్పలపాడు గ్రామానికి చెందిన శ్రీనివాసుల రెడ్డి ఇవాళ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత, కడప పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు భూపేశ్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. దాదాపు 300 మంది అనుచరులతో టీడీపీలోకి చేరారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నారని, ఆ అభివృద్ధిని చూసి టీడీపీలో చేరానని శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఈయన ఇది వరకు వైసీపీలో పని చేశారు.

# డోన్ రైల్వే అండర్‌పాస్ పనులు వెంటనే ప్రారంభించాలి

### సప్త శైల రాజేష్
### జనరల్ మేనేజర్‌ను కోరిన వైసీపీ ప్రజాప్రతినిధులు

**డోన్ ప్రజాజ్యోతి:** డోన్ రైల్వే స్టేషన్?కు రైల్వే జనరల్ మేనేజర్ విచ్చేసిన సందర్భంగా, మాజీ ఆర్థిక శాఖ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగాటి రాజశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితర ప్రజాప్రతినిధులు జనరల్ మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డోన్ పట్టణ ప్రజల దశాబ్దాల కల అయిన రైల్వే అండర్?పాస్ నిర్మాణాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ ద్వారా ఎంతో శ్రమ తీసుకొని మంజూరు చేయించారని గుర్తు చేశారు. అయితే అండర్?పాస్?కు సంబంధించి అన్ని అనుమతులు వచ్చినప్పటికీ ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో పట్టణ ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైల్వే క్రాసింగ్ వద్ద తరచుగా ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడటం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర సేవలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని వారు వివరించారు.



ముఖ్యంగా రోగులను ఆసుపత్రులకు తరలించే అంబులెన్సులు కూడా రైల్వే గేట్ల వద్ద ఎక్కువసేపు నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ అంశంపై గతంలోనే 2025 ఆగస్టు నెలలో డోన్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గుంతకల్లు రైల్వే డివిజనల్ మేనేజర్?కు వినతిపత్రం సమర్పించిన విషయాన్ని కూడా జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువచ్చారు. అయినప్పటికీ పనుల్లో ఎలాంటి పురోగతి లేకపోవడంతో ప్రజల అసహనం పెరుగుతోందని తెలిపారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, డోన్ రైల్వే అండర్?పాస్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతి పదికన ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని వారు జనరల్ మేనేజర్?ను కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు

# వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

**ముమ్మిడివరం ప్రజా జ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసం జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం కొత్తలంక హైస్కూల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్ ఒ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మంగళవారం ప్రారంభించారు.2 లక్షల రూపాయలు తోఈ వాటర్ ప్లాంట్?ను ముదునూరి నాగరాజు, సుబ్బలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం,వారి కుమారులు సీతారామరాజు (ఢిల్లీ రాము) కృష్ణంరాజు, కుమార్తె వరలక్ష్మి ఏర్పాటు చేశారు. విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ఎమ్మెల్యే బుచ్చిబాబు పేర్కొన్నారు . అనంతరం కొత్తలంక గ్రామంలో 73 లక్షల రూపాయలతో మూడు సిసి రోడ్లు నిర్మించనున్న సిమెంట్ రోడ్లకు డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లాఅధ్యక్షులు గుత్తుల సాయి , మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ, చెల్లి అశోక్,





గొలకోటి దొరబాబు, పొద్దోకు నారాయణరావు, గుద్దటి జమ్మి, దాసరి సాయిబాబా, సాగి రాజు సూరిబాబు రాజు, హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ జైను లక్ష్మణ కుమార్ డాక్టర్,బద్రి రమాదేవి సత్యనారాయణ, దూడల స్వామి నాయుడు, నడిమింటి సూర్య ప్రభాకరం, అర్ధాని శ్రీనివాసరావు, దాట్ల బాబు, తాడి జానకిరామ్,చిక్కాల అంజిబాబు, గేదెల రఘునాథ బాబా, తోలేటి రాంబాబు, గుత్తుల మల్లికార్జునరావు, గొల్లపల్లి గోపి,యాళ్ల ఉదయ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విపురి నాగరాజు వర్మ, పొత్తూరి నాగ బాబు, పి రవివర్మ, పొత్తూరి మల్లికార్జున వర్మ, ఎంపీటీసీ గేసాల దుర్గా చందర్రావు, సర్పంచు గుత్తుల కళ్యాణి రమణ, దాసరి గంగాధరరావు, మోకా రాజు, మోకారాంజి, భీమారావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కన్నీటి కష్టాల్లో ‘ఆపన్న హస్తం’..వసుధ ఫౌండేషన్ ఉదారత!

### మంచానికే పరిమితమైన యువకుడికి,క్యాన్సర్ బాధితుడికి ‘ఆర్థిక సాయం’!
### సీఐ కన్నపరాజు,ఎస్సై అప్పలరాజు చేతుల మీదుగా నగదు పంపిణీ
### బాధితుల గుండెల్లో ధైర్యం నింపిన సాయం: ‘వసుధ’ ఫౌండేషన్ మానవత్వం!
### సేవలో ‘వసుధ’ మార్క్: పోలీసు అధికారుల ప్రశంసల జల్లు!

**ఎటపాక,జనవరి 20,ప్రజాజ్యోతి:**సామాజిక సేవలో నిరంతరం ముందుండే వసుధ ఫౌండేషన్ (హైదరాబాద్) మరోసారి తన ఉదారతను చాటుకుంది. ప్రమాదాలు, ప్రాణాంతక వ్యాధులతో ఆర్థికంగా కుంగిపోయిన రెండు కుటుంబాలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకుంది. ఎటపాక మండల పరిధిలో కష్టాల్లో ఉన్న ఇద్దరు బాధితులకు ఫౌండేషన్ ప్రతినిధులు మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ





పరిధిలోని బూరుగువాయి తండాకు చెందిన బాధవత్ నరేష్ ఇటీవల జరిగిన ఘోర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.కాలు,చేయి స్పర్శ కోల్పోయి పక్షవాతంలా నిలిచిపోయి మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం గడవడమే భారంగా మారింది. ఈ విషయాన్ని శ్రీనివాస్ రాజు ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించిన వసుధ ఫౌండేషన్ యాజమాన్యం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది.అదేవిధంగా,లక్ష్మీపురం గ్రామానికి చెందిన వల్లాల వెంకన్న గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్న వెంకన్న పరిస్థితిని గమనించిన ఫౌండేషన్, ఆయనకు కూడా రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.ఈ ఆర్థిక సహాయాన్ని ఎటపాక సీఐ యం. కన్నపరాజు,ఎస్సై జి.అప్పలరాజు చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. కష్టాల్లో ఉన్న వారిని గుర్తించి ఆదుకోవడం అభినందనీయమని,వసుధ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.సకాలంలో స్పందించి తమను ఆదుకున్న వసుధ ఫౌండేషన్ ప్రతినిధులకు బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్నమయ్య జిల్లా పాత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో డివిజన్ స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

### సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు

**రాయచోటి జనవరి 20 ప్రజా జ్యోతి :** రాయచోటి పాత జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం ప్రస్తుతం నిరుప్రయోగంగా ఉన్నందున, ఆర్డీవో డివిజన్ పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డిఓ శ్రీనివాసులకు గారికి, వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, అద్దె భవనాల్లో పనిచేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పరిస్థితి నెలకొంది.ప్రజలు ఒకే పని కోసం వివిధ కార్యాలయాలకు తిరగాల్సి రావడం వల్ల సమయం, ధనం వృథా అవుతుండటంతో పాటు పరిపాలనా సమన్వయం లోపిస్తోంది. ఈ నేపథ్యంలో పాత జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోనే ఆర్డీవో డివిజన్ స్థాయిలోని అన్ని ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలను ఒకేచోట ఏర్పాటు చేస్తే ప్రజలకు సులభమైన సేవలు అందడమే కాకుండా ప్రభుత్వానికి కూడా అద్దె వ్యయం తగ్గి, పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతుంది.కావున, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని పాత జిల్లా కలెక్టర్



కార్యాలయ భవనాల లో ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పలమనేరు వెంకటేష్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి, జె వెంకటేష్, నియోజవర్గ కార్యవర్గ సభ్యులు పి ఆంజనేయులు, ఓబులేసు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ మరియు ఎంవీడి ట్రస్ట్ ఆధ్వర్యంలో లో మెగా ఉచిత వైద్య శిబిరం

### .వెల్లడించిన జొన్నలగడ్డ చౌదరి

**తాళ్లపూడి,జనవరి20,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజుని పురస్కరించుకుని జనవరి 23వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మలకపల్లి గ్రామంలో ఉన్న కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ ట్రస్ట్ మరియు ఎంవిడి ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు మలకపల్లి సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ మెగా ఉచిత వైద్య శిబిరం మరియు బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో జిఎసచవతీతీచల్ హాస్పిటల్, ప్రసన్న నర్సింగ్ హోమ్, లెనోరో డెంటల్ హాస్పిటల్, నేత్ర కంటి హాస్పిటల్ ల్ కు చెందిన సుమారు 15 విభాగాలు గుండె, డెంటల్, కంటి, క్యాన్సర్, జనరల్ కు సంబంధించిన వైద్యులు పాల్గొంటారని. గర్భిణీ స్త్రీలకు సంబంధించిన గర్భసంచి స్క్రీనింగ్ టెస్ట్, బ్రెస్ట్ క్యాన్సర్ సంబంధించి స్క్రీనింగ్ టెస్ట్ అలాగే కిడ్నీ సంబంధించిన టెస్టులు షుగరు ,బిపి టెస్ట్ లు జరిపి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని కావున మండలంలో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు అలాగే అన్నదేవరపేట , పోచవరం రాగోలపల్లి,గజ్జరం,తాడిపూడి,తాళ్లపూడి గ్రామాల నుంచి వచ్చే వారికి ఉచితంగా బస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలు నిమిత్తం వచ్చే వారికి ఉచితంగా భోజనం సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మద్దిపాటి ప్రకాశం, మద్దిపాటి రామారావు, జిఎసచవతీతీచల్ క్యాన్సర్ హాస్పటల్ ఆర్గనైజర్ డి వెంకట్రావు, రాజమహేంద్రవరం పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, కొటారు వెంకట్రావు, మద్దుకూరి శ్రీనివాస్, మారిన రామ్మూర్తి, యనమదల సుబ్రహ్మణ్యం, కొవ్వూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుమాక జయరాజు,మద్దిపాటిసత్యనారాయణ ,గెద్దం జాన్ తదితరులు పాల్గొన్నారు



# పోస్టల్ శాఖ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ యర్రబోలుకు ఆత్మీయ సన్మానం.



**ముత్తుకూరు, జనవరి 20( ప్రజా జ్యోతి) :** పంటపాలెం గ్రామంలోని పోస్టల్ శాఖ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ యర్రబోలు రామ్మోహన్ కు మంగళవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. కేంద్ర ప్రభుత్వ శాఖలో ఆయన 35 సంవత్సరాల పాటు ఈ ఉద్యోగం లో ఉంటూ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించగా స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీని వాసులు అధ్యక్షత వహించినారు. కుటుంబ సభ్యులు సిహెచ్ మనోహర్ బాబు, తేజస్విని (విజయశ్రీ బ్లడ్ సెంటర్ నెల్లూరు) దేవ మనస్విని , గోహిత షణ్ముఖి లు కార్యక్రమం ఏర్పా ట్లను పర్యవేక్షణ చేశారు. స్థానికులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి , పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి ,ఉప సర్పంచ్ బ్రహ్మానందం, గ్రామస్తులు మల్లికార్జున్, మారు శ్రీనివాసులు రెడ్డి, కలిచేటి భాస్కర్ రెడ్డి, మూగ బాలస్వామి, పోస్టల్ శాఖ ఉద్యోగులు సుధీర్, మంజూష, రవి, మల్లికార్జున్, హాజరయ్యారు. పదవీ విరమణ పొందినయర్రబోలు రామ్మోహన్ కు పలువురు ఆత్మీయ సన్మానం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు హాజరై సాలువాలు కప్పి ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. తదుపరి సర్పంచ్ ఆలపాక మాట్లాడారు. 35 సంవత్సరాల పాటు పోస్టల్ శాఖలో వివాద రహితుడుగా పనిచేస్తూ ఉద్యోగానికి పేరు తీసుకొచ్చారని సర్పంచ్ అన్నారు. కుటుంబం కంటే ఉద్యోగమే గొప్పదనం భావిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేశారని సర్పంచ్ అన్నారు. పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అవసరమైన ఖాతాలను ప్రారంభించడం చేశారని సర్పంచ్ చెప్పడం జరిగింది. భారీ మొత్తంలో డిపాజిట్లు చేయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పోస్టల్ శాఖ అధికా రులు సుధీర్, మంజూష, గోవింద్ నాయక్, రవి, మల్లికార్జున్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ-నారీ సి ఆర్ పి,లకు శిక్షణ కార్యక్రమం.

**ప్రజా జ్యోతి న్యూస్ రుద్రవరం జనవరి 20 :** రుద్రవరం మండల కేంద్రంలోని రుద్రమదేవి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సెర్ఫ్ ) పంచాయతీ రాజ్ మరియు గ్రామాభివృద్ధి శాఖ నిర్మాణ సారథ్యంలో ఈ-నారీ సి ఆర్ పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వెలుగు ఏపిఎం వసంత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణలో డ్వాక్రా మహిళలకు మరో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ- నారీ పేరుతో కొంతమందిని నియమించడానికి వివిధ అంశాలపై డ్వాక్రా మహిళ సంఘాల లోని సభ్యులకు నేడు వెలుగు సిసి లు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపా రు. డ్వాక్రా మహిళా సంఘాల లోనే ఈ అర్హత లు కలిగి వారికి వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి 10వ తరగతి ఉత్తీర్ణురాలై ఆండ్రాయిడ్ ఫోను కలిగి ఉపయోగించడం వచ్చి ఉండాలి. ఈ అర్హతలు కలిగిన వారిని పొదుపు సంఘాల సభ్యులు అంగీకరించిన అనంతరం శిక్షణ ఇవ్వడం జరుగుతుం ద న్నా రు. ముఖ్యంగా మన డబ్బులు మన లెక్కలు అనే యాప్ లో





పొదుపు సంఘాల కు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు పలు అంశాలను ఈ -నారీ సి ఆర్ పి లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ అనంతరం వీరిని గ్రామైక్య సంఘం లోని 10 పొదుపు సంఘాల కు ఒక ఈ- నారిని ఎన్నుకొని ఈ పొదుపు సంఘాల కు సంబంధించిన వివరాలను సభ్యులకు మరియు లీడర్ కు అందజేయాల్సిన బాధ్యత ఈ- నారి సిఆర్ పి లకు మాత్రమే ఉంటుందన్నారు. డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు ఆర్థికంగా అండగా ఉండటంతో పాటు డబ్బును పొదుపు చేసు కునే లా ప్రత్యామ్నాయ ఆదాయాలను మరియు వనరులను కల్పించడం కోసమే ఈ -నారి సి ఆర్ పి లను ఎన్నుకొని జనవరి20,21,22 తేదీలలో శిక్షణ కార్యక్రమం నిర్వ హించడం దీనిముఖ్య ఉద్దేశమని వెలుగు ఏపిఎం వసంతపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి పి నిర్మల, వెలుగు సీసీలు హరి, జైపాల్,అజీరయ్య, రాధా రాణి, మస్తానమ్మ, వివో ఏలు మరియు ఈ -నారి సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి ఆత్మార్పణ దినోత్సవం వేడుకలు



### అమ్మవారి పల్లకి గ్రామోత్సవం నిర్వహించిన ఆర్యవైశ్యులు

**ప్రజా జ్యోతి న్యూస్ రుద్రవరం జనవరి 20 :** ఆర్యవైశ్యుల ఇలవేల్పైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు రుద్రవరం శ్రీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి వేద పండితులు రామడుగు కౌసి విశ్వనాథ శర్మ, శేషఫణి శర్మ ల ఆద్వర్యంలో విశేష పూజలు నిర్వహిం చారు. మొదట అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అంతరం అమ్మవారిని అలంకరించి దూప దీప నైవేద్యాలతో అర్చన మరియు మంగళ హారతి నిర్వహించారు. పూజ అంతరం గణపతి హోమం, పంచసూక్త హోమం నవగ్రహ హోమం మరియు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయత్రం అమ్మవారి పల్లకి గ్రామోత్సవం నిర్వహించి తదుపరి కుంకుమార్చన మహా మంగళ హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంకదార శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు కోశాధికారి నల్లగట్ల వెంకట సత్యనారాయణ, సంఘం పెద్దలు గంగిశెట్టి తిమ్మయ్య, చోళవేటి వెంకటశెట్టి, పెరుమాళ్ళ నరసింహయ్య, కమిటీ సభ్యులు, యువజన సంఘం మరియు రుద్రవరం గ్రామ మరియు మండల పరిసర ప్రాంతాల ఆర్యవైశ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ-నారీ సి ఆర్ పి,లకు శిక్షణ కార్యక్రమం.

**ప్రజా జ్యోతి న్యూస్ రుద్రవరం జనవరి 20 :** రుద్రవరం మండల కేంద్రంలోని రుద్రమదేవి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మంగళవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సెర్ఫ్ ) పంచాయతీ రాజ్ మరియు గ్రామాభివృద్ధి శాఖ నిర్మాణ సారథ్యంలో ఈ-నారీ సి ఆర్ పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వెలుగు ఏపిఎం వసంత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణలో డ్వాక్రా మహిళలకు మరో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ- నారీ పేరుతో కొంతమందిని నియమించడానికి వివిధ అంశాలపై డ్వాక్రా మహిళ సంఘాల లోని సభ్యులకు నేడు వెలుగు సిసి లు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళా సంఘాల లోనే ఈ అర్హత లు కలిగి వారికి వయస్సు 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి 10వ తరగతి ఉత్తీర్ణురాలై ఆండ్రాయిడ్ ఫోను కలిగి ఉపయోగించడం వచ్చి ఉండాలి. ఈ అర్హతలు కలిగిన వారిని పొదుపు సంఘాల సభ్యులు అంగీకరించిన అనంతరం శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. ముఖ్యంగా మన డబ్బులు మన లెక్కలు అనే యాప్ లో పొదుపు సంఘాల కు సంబంధించిన బ్యాంకు లావా దేవీలు పలు అంశాలను ఈ -నారీ సి ఆర్ పి లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ అనంతరం వీరిని గ్రామైక్య సంఘం లోని 10 పొదుపు సంఘాల కు ఒక ఈ- నారిని ఎన్నుకొని ఈ పొదుపు సంఘాల కు సంబంధించిన వివరాలను సభ్యులకు మరియు లీడర్ కు అందజేయాల్సిన బాధ్యత ఈ- నారి సిఆర్ పి లకు మాత్రమే ఉంటుందన్నారు. డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు ఆర్థికంగా అండగా ఉండటంతో పాటు డబ్బు ను పొదుపు చేసుకునే లా ప్రత్యామ్నాయ ఆదాయాలను మరి యు వనరులను కల్పించడం కోసమే ఈ -నారి సి ఆర్ పి లను ఎన్నుకొని జనవరి20,21,22 తేదీలలో శిక్షణ కార్య క్ర మం నిర్వహించడం దీనిముఖ్య ఉద్దేశమని వెలుగు ఏపిఎం వసంతపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ, కార్యదర్శి పి నిర్మల, వెలుగు సీసీలు హరి, జైపాల్,అజీరయ్య, రాధా రాణి, మస్తానమ్మ, వివో ఏలు మరియు ఈ -నారి సి ఆర్ పి లు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నియంత్రణ విషయంలో రాజీ పడేది లేదు :ఆత్మకూరు సిఐ గంగాధర్




**ఆత్మకూరు జనవరి 20,ప్రజా జ్యోతి:** నెల్లూరు జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం ఉదయం నుండి పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణపై ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.గంగాధర్ రావు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో తమ డిఎస్పి కే వేణుగోపాల్ సూచనలతో ఆత్మకూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సిఐ తెలిపారు.పట్టణంలో నిర్దిష్టంగా కేటాయించిన ప్రదేశాలలోనే ఆటోలను, స్కూటర్లను ఇతర వాహనాలను నిలుపుదల చేయాలని ప్రధాన వీధిలో రోడ్డుకు అడ్డంగా రోడ్డు మార్జిన్ దాటి వాహనాలు నిలపరాదని అలా ఆదేశాలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా సీఐ తెలిపారు. ఆర్టీసీ డిపో నుండి సత్రం సెంటర్ వరకు తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. మున్సిపల్ బస్టాండ్ వద్ద ఆటో కార్మికులకు దీనిపై అవగాహన కల్పిస్తూ క్రమ పద్ధతిలో ఆటోలు ఉంచుకోవాలని సూచించారు.అలాగే ఆత్మకూరు పట్ల ప్రజలు కూడా వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపకుండా నిర్దేశించిన ప్రదేశాలలో ఉంచుకోవాలని పోలీసు వారి ఆదేశాలను అనుసరించాలని తెలిపారు. పోలీసు వారి ఆదేశాలను ఉల్లంఘిస్తే వారిపై కేసును నమోదు చేస్తామని తెలిపారు.

# మహబూబ్ నగర్ వద్ద రోడ్డు ప్రమాదం

### “ఎమ్మిగనూరుకి చెందిన తల్లి, కూతురు మృతి

### అడ్డంగా వచ్చి ఢీకొన్న బులోరో వాహనం

**ఎమ్మిగనూరుజనవరి 20(ప్రజా జ్యోతి):** తెలంగాణరాష్ట్రం మహబూబ్నగర్ జిల్లా మూసాపేట మండలం జానంపేట గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎమ్మిగనూరుకు చెందిన రాధా (42) ఆమె కూతురు లక్ష్మీ దుర్గ (8) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో హైదరాబాదు నుండి ఎమ్మిగనూరుకు వస్తున్న మాజీ మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఆయన బావమరిది, కుటుంబ సభ్యులతో కలిసి వస్తుండగా, మహబూబ్నగర్ మీదుగా హైదరాబాద్ కు వెళ్తున్న ఆటో, బలోరాలు రెండు ఆగి ఉన్న ఆగి ఉన్న లారీని ఢీకొన్నాయి. బలోరో వాహనం టైరు పగిలి పోవడంతో బలోరో అదుపు తప్పి హైదరాబాదు నుండి ఎమ్మిగనూరుకు వస్తున్న కారును ఢీకొనడంతో కారులో పయనిస్తున్న మొత్తం ఐదు మందిలో రాధ (42) లక్ష్మీ దుర్గ (8) అక్కడికక్కడే మృతి చెందగా, కారులోప్రమాదంలో నుజ్జు నుజైన వాహనాలు పయనిస్తున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి. గాయాలైన వారిని






మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుప త్రిలో చేర్పించారు. మృత దేహాలను ఆసుప త్రిలోని మార్చురీ రూమ్లో ఉంచారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న సాటి వారికి ఉపయోగపడాలని ఉద్దేశంతో తన భార్య, కూతురు కళ్ళు, దానం చేసిన బసిరెడ్డి.

**కళ్లు దానం చేసి మానవత్వం చాటిన బసిరెడ్డి:-** ఎమ్మిగనూరు వైసీపీ నాయకుడు బసిరెడ్డి కుటుంబంలో విషాదం నెలకొంది. రోడ్డు ప్రమాదంలో మరణించిన తన భార్య రాధా, కూతురు లక్ష్మీదుర్గ నేత్రాలను ఆయన దానం చేశారు. పుట్టెడు దుఃఖంలోనూ బసిరెడ్డి తీసుకున్న నిర్ణయం అందరినీ కదిలించింది. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ బృందం ఆసుపత్రికి చేరుకుని వైద్య నిబంధనల ప్రకారం వారి కళ్లను సేకరించారు. బసిరెడ్డి గొప్ప మనసును పలువురు ప్రశంసించారు.

# రాపాక గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పశువుల ఆసుపత్రి ఆవరణంలో ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ పశు వైద్య శిబిరంలో పశు వైద్యాధికారులు హేమంత్, ఇందిర పాడి రైతులకు తగు సూచనలు చేసి ఉచితంగా వైద్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు, జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ శేషగిరిరావు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం.



**ఎమ్మిగనూరు జనవరి 20(ప్రజా జ్యోతి):** పట్టణ శివారు ఆదోని రోడ్డులో ఉన్న ఎలచవతీతీచల్సీ కాలువలో మంగళవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. సుమారు 25 ఏళ్ల వయసున్న యువకుడి శవం తేలుతూ ఉండడాన్ని పోలీసులు గుమనించారు.ఎమ్మిగనూరు రూరల్ పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించి ఆస్పత్రికి తరలించారు. మృతదేహం కుడిచేతిపై మధు అని, ఎడమ చేతిపై యారో మార్క్ ఉన్న పచ్చ బొట్టు ఉందని పోలీసులు తెలిపారు. వివరాలు తెలిస్తే ఎమ్మిగనూరు గ్రామీణ పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని తెలిపారు.

## సబ్సిడీ కింద నువ్వుల విత్తనాలు అందజేత




**చాగలమర్రి ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 20 :** చాగలమర్రి మండలంలోని మల్లెవేముల గ్రామ రైతులకు మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ మరియు జిల్లా ఏరువాక కేంద్రం, కర్నూలు సంబంధించి ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ పి.సుజాత మరియు శాస్త్రవేత్త సతీష్ కుమార్ వారి ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా 6 మంది రైతులకు నువ్వుల విత్తనాలు సబ్సిడీ క్రింద పంపిణీ చేయడం జరిగింది. నూనె గింజల సాగు ప్రోత్సాహం కొరకు నువ్వుల పంటలో దిగబడి పెంచాలని లక్ష్యంతో అనకాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం నుండి నూతన నల్ల నువ్వుల రకం"వీ-66 రకం ను రైతులకు అందించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో నూనె గింజల పంటలు చాలా తక్కువగా సాగులో ఉన్నాయని అందుకు ప్రోత్సాహకంగా ఏరువాక కేంద్రం ద్వారా రైతులలో అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు సాధించే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.

# బసిరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన బుట్ట నీలకంఠ

ఘోర రోడ్డు ప్రమాదంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన బుట్ట నీలకంఠ



**ఎమ్మిగనూరు జనవరి 20(ప్రజాజ్యోతి) :** ఎమ్మిగనూరు నుండి హైదరాబాద్?కు వెళుతుండగా మహబూబ్?నగర్ జిల్లా, ముసాపేట మండలం జానంపేట సమీపంలోని చీం-44 జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి గారి ధర్మపత్ని రాధ మరియు కుమార్తె లక్ష్మీ దుర్గ మృతి చెందడం అత్యంత విషాదకరం.ఈ విషాద ఘటన నేపథ్యంలో బుట్టా ఫౌండేషన్ అధినేత, వైయసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామంలోని బసిరెడ్డి గారి నివాసానికి చేరుకొని, మృతుల భౌతిక కాయాలకు పూలమాలలు వేసి చివరి నివాళులు అర్పించారు.అనంతరం బసిరెడ్డి గారితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ తీరని దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు కుటుంబానికి ఇవ్వాలని ప్రార్థించారు. ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొంటూ, పార్టీ తరఫున మరియు వ్యక్తిగతంగా కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైయసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని మృతులకు తమ సంతాపాన్ని తెలియజేశారు.

# ధర్మం కోసం నిలిచిన వాసవీమాత మరణం అమరత్వం:

రాష్ట్ర మంత్రి నిమ్మల

రాష్ట్ర పండుగగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి నిమ్మల దంపతులు

**వాసవి పెనుగొండ,(ప్రజాజ్యోతి ) జనవరి – 20:** పశ్చిమ గోదావరి జిల్లా వాసవిపెనుగొండలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆలయ మర్యాదలతో రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు దంపతులకు, మాజీ మంత్రి టీడీపీ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణకు వేద పండితులు స్వాగతం పలకగా, వీరు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ మంత్రి నిమ్మల రామానాయుడు దంపతులను, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణలను ప్రత్యేకంగా సత్కరించారు. వాసవిపెనుగొండ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో హాజరయ్యారు. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, దేవాదాయ శాఖ ఆర్ జె సి వి.త్రినాధరావు, డిసి రమేష్ బాబు, జిల్లా దేవాదాయశాఖ అధికారి సూర్య ప్రకాష్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ పరేపల్లి రాకేష్, పెనుగొండ తహసిల్దార్ అనిత కుమారి, ఎంపీడీవో టి.సూర్య నారాయణమూర్తి, ఆలయ ఈవో గుబ్బల రామ పెద్దింట్ల రావు, ఆలయ ప్రధాన అర్చకులు కోట సుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు, స్థానిక కూటమి నాయకులు, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# త్యాగం, సత్యం, ధర్మానికి ప్రతీకగా వాసవి మాత

రాష్ట్ర మంత్రి నిమ్మల

ఘనంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి నిమ్మల దంపతులు, ఆచంట ఎమ్మెల్యే పితాని

**వాసవి పెనుగొండ,(ప్రజాజ్యోతి ) జనవరి – 20:** పశ్చిమ గోదావరి జిల్లా వాసవి పెనుగొండలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని మంగళవారం రాష్ట్ర పండుగగా అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ మర్యాదలతో రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు దంపతులకు, మాజీ మంత్రి రాష్ట్ర టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణకు వేద పండితులు స్వాగతం పలకగా, వీరు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. పెనుగొండను వాసవి పెనుగొండగా ప్రభుత్వం పేరు మార్చి ఆర్య వైశ్యులపై ఉన్న ప్రేమను చాటుకున్నాం అన్నారు.ప్రభుత్వంఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉంద ని స్పష్టం చేశారు. ధర్మం కోసం నిలిచిన వాసవి మాత అమరత్వానికి ప్రతీక అని అన్నారు. త్యాగం, సత్యం, ధర్మానికి ప్రతీకగా నిలిచిన శ్రీ వాసవి మాతకు నేడు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘన నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. ధర్మానికి ప్రాణం పోసిన మహోన్నత త్యాగమూర్తి వాసవి అమ్మవారి జీవితం ఆదర్శనీయం అన్నారు. వాసవి అమ్మవారి సందేశం ఏ కులానికో, మతానికో పరిమితం కాదని, సమాజంలో శాంతి, ఐక్యత, సత్యమార్గం నిలవాలని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఐశ్వర్య వంతంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, దేవాదాయ శాఖ ఆర్ జె సి వి.త్రినాధరావు, డిసి రమేష్ బాబు, జిల్లా దేవాదాయశాఖ అధికారి సూర్య ప్రకాష్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ పరేపల్లి రాకేష్, పెనుగొండ తహసిల్దార్ అనిత కుమారి, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి, ఆలయ ఈవో గుబ్బల రామ పెద్దింట్లరావు, ఆలయ ప్రధాన అర్చకులు కోట సుబ్రమణ్యం, వివిధ శాఖల అధికారులు, స్థానిక కూటమి నాయకులు,వివిధప్రాంతాలనుంచిభక్తులు, తదితరులు పాల్గొన్నారు




# ఏపీజీబి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు







**దువ్వూరు,జనవరి 20 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలం గుడిపాడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఆధ్యర్యంలో నిన్న చల్లబసాయపల్లె,గుడిపాడు హైస్కూలల్లో ఆర్థిక అక్షరాస్యత పై సదస్సు మంగళవారం నిర్వహించారు.చక్కటి కళాజాత కార్యక్రమంతో వివిధ బ్యాంకు సేవలపై ఖాతాదారులకు చక్కగా వివరించడం జరిగింది.బ్యాంకు మేనేజర్ కొణిదెల నాగేశ్వరరావు బ్యాంకు అందిస్తున్న ప్రధానమంత్రి జీవన జ్యోతి రూ 346 లతో సురక్ష భీమా యోజన రూ 20 లతో నాలుగు లక్షల వరకు ప్రమాద భీమా పొందే సౌకర్యం ఉందన్నారు.అలాగే అటల్ పింఛన్ యోజన తో అరవై సంవత్సరాల తర్వాత వెయి నుండి ఐదు వేలవరకు పింఛను పొందవచ్చన్నారు. అలాగే గృహ, విద్య, పంట, రుణాలు, బంగారు పై కూడా రుణాలు అందిస్తామన్నారు. పదేళ్లు పైబడిన పిల్లలకు జెడివై ఖాతాలు ప్రారంభించవచన్నారు.ఇతర బ్యాంకు సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంతి, ఫీల్డ్ ఆఫీసర్ సుధీర్ బాబు క్యాషియర్ శివ, బీసీ సుబ్బారాయుడు పాల్గొన్నారు.

## మలేరియా డెంగ్యూ వ్యాధులపై అవగాహన



**కాట్రేనికోన ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం కాట్రేనికోన మండలం కాట్రేనికోన బలుస్తుతిప్పా పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వర రావు సూచించారు, కాట్రేనికోన మండల పరిధిలో బలుసుతిప్ప గ్రామంలో జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వర రావు సందర్శించి, అక్కడి ప్రజలను ఉద్దేశించి మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు,వ్యక్తిగత పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారన్నారు.అంగన్ వాడి స్కూల్ మరియు ఎంపీపీ స్కూల్ ను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చి పరిసరాల పరిశుభ్రత గురించి తెలియ జేశారు,ఆయన వెంట రాజ్ కుమార్,క్రాంతి కుమార్,హెల్త్ అసిస్టెంట్ లు,నాగేంద్ర,రాదాకృష్ణ, శ్రీనివాస్,ఆశ పాల్గొన్నారు

# స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ప్లాన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం




**గుంతకల్లు జనవరి 20 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ యాక్షన్ ప్లాన్ అధికారుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి హాజర య్యారు. ముందుగా ఎమ్మెల్యే కి అధికారులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు విజన్ 2020 అని అమలు చేసిన చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అద్భుత విజయాలు సాధించారని, ఈనాడు స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ ప్లాన్ లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇళ్ళు మరియు స్థలం కేటాయించా లని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూచించడంతో గుంతకల్లు పట్టణం ఎంపీడీవో కార్యాల యం నందు అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి స్థలము కేటాయించి పేదలకు సమకూర్చి విజన్ 247 ఆశయాలకు అనుగుణం గా గుంతకల్లు నియోజకవర్గా న్ని కూడా ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో మరియు సంబంధిత అధికారులు గుంతకల్లు పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.


## రబి కాలం పంటలు,పంట నమోదు చేసుకోండి

– ఎఓ అమర్నాథ్ రెడ్డి




**దువ్వూరు, జనవరి 20 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి నిర్వహించారు.ఎఓ మాట్లాడుతూ రబి కాలం లో సాగు చేసిన పంటలను,పంట నమోదు చేసుకోవాలని తద్వారా మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పుడు పంటను అమ్ముకునే వీలు కలుగుతుందని కావున రైతులందరూ పంట నమోదు చేసుకోవాలని.అలాగే పంటలకు అధిక మోతాదులో యూరియా వాడుతున్నారని అలా వాడడం వల్ల పంటలకు చీడపీడలు మరియు తెగుళ్ల ఎక్కువ అవుతాయని ఆయా పంటలకు సరిపడా యూరియా వాడవలనని ఎరువుల సమతుల్యం పాటించవలసిందని భాస్వరము,పోటాష్ కూడా పైర్లకు అవసరమవుతాయని. తెలియజేశారు ముఖ్యంగా పొటాష్ రైతులు పైర్లకు చాలా తక్కువ మరియు వాడడం లేదని పొటాష్ వాడడం ద్వారా పంటకు రోగ నిరోధక శక్తి ఇచ్చి పంట నాణ్యతగా మరియు అధిక దిగుబడిని ఇస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు మమత ప్రకృతి,వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం



**జనవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ మొదలుకొని అమ్మవారికి విశేషంగా గణపతి, నవగ్రహ, రుద్ర, చండీ హోమాలను వేదపండితులు లోకక్యాణార్థం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూర్ణాహుతిగా హోమ, సుంగంధ. పూజాద్రవ్యాలను సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజించారు. అమ్మవారి మూలవిరాటు పంచామృతాభిషేకం, మంగళహా రతులు, మంత్రపుష్పం, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య జరిగాయి. అమ్మవారి బంగారు శ్రీచక్రమేరువుకు ప్రత్యేక పూజలను చేశారు. అమ్మవారి మూలవిరాటు విశేష అభిషేకాలు చేసి వజ్ర కిరీటంతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వినియోగం చేశారు. సాయంత్రం 102 మంది ఆర్యవైశ్య తన్యకలు వివిధ రకాల పూలతో నింపిన 102 గంపలను తీసుకొని పుర వీధుల్లో వాసవి మాత నామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. అనంతరం అమ్మవారి మూలవిరాట్ను పుష్పాలతో అభిషేకించారు. 102 మంది ఆర్యవైశ్య మహిళలు సామూహికంగా లక్ష కుంకుమార్చన ఆచరించారు. పసుపు, కుంకుమ, దీపాలు, నైవేద్యంతో అమ్మవారిని అర్చించి తమను కాపాడమని శరణువేడారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సభఅధ్యక్షుడు బుశెట్టి రాంమోహనరావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు. ఆర్యవైశ్య సభప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యర్రగుంట్ల గ్రామం ఆణిముత్యం చుంచు లక్ష్మి నరసింహా కు ప్రతిభకు దక్కిన డాక్టరేట్ పట్టా




**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 20 :** శిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో పుట్టిన పేదింటి బిడ్డ చుంచు లక్ష్మి నరసింహ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నాడు. యర్రగుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలోగల చుంచు నరసింహ (టైలర్) కుమారుడు లక్ష్మి నరసింహ ఫిజియో థెరపీ లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసి ఫిజియోథెరపీలో ప్రతిభ కనబరిచిన సందర్భంగా కడప పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రి వారు ద్వారా డాక్టరేట్ పట్టా అందుకున్న చుంచు లక్ష్మి నరసింహ ను పలువురు ప్రశంసలు పొందుతున్నారు. కార్పొరేట్ కళాశాలలో కోచింగులు లేకుండా గ్రామీణ పరిధిలోనే ఉన్నత విద్యను పూర్తి చేసుకోవడం ఫిజియోథరిపిలో డాక్టరేట్ పట్టాను పొందడం అభినందించదగ్గ విషయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కూనవరం మండలంలో మద్యం అక్రమాలకు అడ్డుకట్టే లేదా?

బార్‌లా మారిన వైన్ షాపులు
బెల్ట్ షాపులతో బహిరంగ ఒప్పందాలా?
ఎక్సైజ్ శాఖ మౌనం వెనుక ఏం జరుగుతోంది?
ప్రభుత్వ నిబంధనలు కాగితాలకే పరిమితమయ్యాయా?







**కూనవరం,జనవరి 20(ప్రజాజ్యోతి) :** కూనవరం మండలంలో జరుగుతున్న మద్యం వ్యాపారాన్ని పరిశీలిస్తే, వైన్ షాపులు--బెల్ట్ షాపులు ఒకే తాటిపై నడుస్తున్నాయా? అనే అనుమానాలు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి. వైన్ షాపులు కేవలం మద్యం విక్రయాలకు మాత్రమే అన్న నియమాలు గాలికి వదిలేసి, బార్ షాపుల్లా సిట్టింగ్ సౌకర్యాలతో బహిరంగంగా మద్యం తాగేందుకు అనుమతించడం చర్చనీయాంశంగా మారింది.కూనవరం మండలంలోని కొన్ని వైన్ షాపుల్లో పరిస్థితి చూస్తే, అవి బార్ షాపులకంటే ఏ మాత్రం తక్కువగా లేవన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. షాపు పక్కనే సిండికేట్ దుకాణం, వెనుకవైపు సిట్టింగ్ ఏర్పాటు,ఆ పక్కనే నాన్ వెజ్ తో చేసిన"ఆహా ఏమి రుచులు",తినుబండారాల విక్రయాలు, ఇవన్నీ కలిపి చూస్తే ఇది నిబంధనలకు పూర్తిగా విరుద్ధం కాదా? వైన్ షాపులో సిట్టింగ్ పర్మిషన్ ఎవరు ఇచ్చారు? అన్న ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు."బెల్ట్ షాపుల మాయాజాలం"మరింత ఆశ్చర్యకరం ఏమిటంటే, వైన్ షాపుల్లో దొరకని మద్యం బెల్ట్ షాపుల్లో లభించడం,అలాగే బెల్ట్ షాపుల్లో దొరకని మద్యం వైన్ షాపుల్లో లభించడం.ఇది యాదృచ్ఛికమా? లేక వైన్ షాపులు--బెల్ట్ షాపుల మధ్య అండర్?స్టాండింగ్?తో అక్రమ వ్యాపారం సాగుతోందా? అన్న అనుమానాలకు ఇది బలం చేకూరుస్తోంది. అక్రమ మద్యం సరఫరా జరుగుతున్నా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ ఎక్కడ?ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ పాత్ర ఏమిటి? తనిఖీలు జరగడం లేదా? లేక తెలిసీ కళ్లుమూసుకుంటున్నారా? అన్న ప్రశ్నలు ప్రజలను వేధిస్తున్నాయి. యువత మద్యం మత్తులో చెడు అలవాట్లకు బానిసవుతుంటే, మహిళలు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా అధికారుల మౌనం అనుమానాలకు తావిస్తోంది.సామాజిక ప్రభావం -- ఎవరు బాధ్యత వహిస్తారు? మద్యం అక్రమ విక్రయాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నేరాలు పెరగడం, కుటుంబ కలహాలు, ఆర్థిక సంక్షోభాలు తలెత్తుతున్నాయన్న వాస్తవాన్ని విస్మరించలేం. ప్రజారోగ్యం, సామాజిక శాంతిభద్రతలపై దీని ప్రభావం తీవ్రంగా ఉన్నా, చర్యలు ఎందుకు కనిపించట్లేదు?ప్రజల డిమాండ్ ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, కూనవరం మండలంలో జరుగుతున్న మద్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వైన్ షాపులు, బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే, ఈ అక్రమ వ్యవహారం మరింత విస్తరించి, సామాజిక సమస్యగా మారే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# పేదల ఆరోగ్యానికి 'ముఖ్యమంత్రి సహాయనిధి' కొండంత అండ

## - ఎమ్మెల్యే వరద





**జనవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మంగళవారం ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 22 వ విడత నియోజవర్గానికి చెందిన 104 మంది లబ్ధిదారులకు రూ.35.72 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో,కూటమి ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి,వారి ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోంది.ప్రాణాపాయ స్థితిలో ఉండి,వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక సంజీవనిలా మారుతుంది. దరఖాస్తు చేసుకున్న వెంటనే స్పందిస్తూ,పూర్తిస్థాయిలో ఆర్థిక సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి గారి నిర్ణయాలు ఎందరో పేదల ప్రణాలను నిలబెడుతున్నాయి. రాష్ట్రంలో విద్య,వైద్య రంగాల అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తూ,ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటాం.

# మన్యంకొండ పండుగ నాటికి ఒరిస్సా-- ఆంధ్ర బ్రిడ్జి పూర్తి!

## పునరుద్ధరమైన పనులౌ వేగంగా నిర్మాణం

## గ్రామస్తుల్లో ఆనందరౌ రాకపోకలకు సౌలభ్యం




**మోతుగూడెం,జనవరి 20,ప్రజాజ్యోతి:**ఒరిస్సా రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్?ను అనుసంధానించే కీలక బ్రిడ్జి ప్రారంభానికి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. కొంతకాలం వివిధ కారణాలతో నిలిచిపోయిన నిర్మాణ పనులు ప్రస్తుతం తిరిగి ఊపందుకుని వేగంగా కొనసాగుతున్నాయి.ఒరిస్సా ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని కాంట్రాక్ట్ సంస్థ ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది.రాబోయే మన్యంకొండ పండుగ నాటికి బ్రిడ్జి పూర్తిస్థాయిలో సిద్ధం అవుతుందని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.బ్రిడ్జి అందుబాటులోకి రావడం ద్వారా ఒరిస్సా--ఆంధ్ర మధ్య రాకపోకలు గణనీయంగా పెరుగుతాయని,వాణిజ్యంతో పాటు ప్రజల దైనందిన ప్రయాణాలు సులభతరం అవుతాయని అధికారులు తెలిపారు.ఈ బ్రిడ్జి నిర్మాణంతో తమ ప్రాంత అభివృద్ధికి నూతన దారులు తెరుచుకుంటాయని స్థానిక గ్రామస్తులు అభిప్రాయపడుతూ,పనులు త్వరగా పూర్తవ్వాలని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కి సాదర స్వాగతం




**జనవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జమ్మలమడుగు మండలం లోని ఎస్ ఉప్పలపాడు ఆదర్శ గ్రామాన్ని మంగళవారం సాయంత్రంపర్యటించేందుకు వైఎచర్ కడప జిల్లా విమానాశ్రయమునకు మంగళవారం మ. 3.50 గం.లకు చేరుకోగా ..జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా లు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం కడప విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన జమ్మలమడుగులోని ఎస్.ఉప్పలపాడు ఆదర్శ గ్రామాన్ని సందర్శించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బయలుదేరి వెళ్ళారు.

# ఘనంగా శ్రీ దస్త గిరయ్య స్వామివారి వార్షికోత్సవం



**గుంతకల్లు జనవరి 20 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని గుత్తి రోడ్డు నందు గల జానకమ్మ హోటల్ ఎదురుగా ఉన్నటు వంటి శ్రీ దస్తగిరయ్య స్వామి ఉరుసు ఎనిమిదవ వార్షికో త్సవ కార్యక్రమం మంగళవారం ఉదయం ఘనంగా ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వందలాది మంది భక్తులు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు మేస్త్రి దొడ్డప్ప పాల్గొన్నారు. దర్గా నిర్వాహకులు ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం సత్కరించి తీర్థ ప్రసాదాలు ఆయనకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా దొడ్డప్ప మాట్లాడు తూ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలపడం జరిగింది. కార్యక్రమంలో భక్తు లు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

# ఎమ్మెల్యే పుట్టా ఆదేశాల మేరకు నరసన్నపల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన జిల్లా విద్యా శాఖ అధికారి



**బ్రహ్మంగారిమఠం– ప్రజా జ్యోతి జనవరి 20 :** మైదుకూరు నియోజక వర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు జిల్లా విద్యా శాఖ అధికారి షంషుద్దీన్ మంగళవారం పరిశీలించారు.నరసన్నపల్లి గ్రామం లోని పాఠశాల ను వచ్చే విద్యా సంవత్సరం నుండి 3,4,5 తరగతులకు పెంచేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రజల, విద్యార్థుల తల్లితండ్రుల అభి ప్రాయం అడిగి తెలుసుకున్నారు.వచ్చేవిద్యాసంవత్సరంనుండి కొనసాగించేవిధంగా కృషిచేస్తానని తెలియజేశారు. అనంతరం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ను పరిశీలించారు.మధ్యాహ్నం భోజనం, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో యం ఇ ఓ డి. పుల్లయ్య, శ్రీ జి. వెంకటేశ్వర్లు, విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో,31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు




**దువ్వూరు, జనవరి 20 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండల పరిధిలోని మదిరేపల్లె గ్రామ పంచాయతీలో పశు ఆరోగ్య శిబిరాలను మైదుకూరు నియోజకవర్గ రైతు సంక్షేమ అధ్యక్షుడు కారపు రెడ్డి సంజీవరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ శిబిరం లో కానగూడూరు పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో15 పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 61దూడలకు న ట్టల నివారణమందులు, 55సాదారణ చికిత్స,1306 గొర్రెలుడమేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే పశు భీమా, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. వియలచవతీతీచ భగీరది, విఎ లక్ష్మి కాంత్, ఎహెచచవతీతీచలు ఆరిఫ్,మహిత,సుప్రజ, హరి జీవ మిత్ర మరియు ,పాడి రైతులు, జీవాల సంరక్షకులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో ఇండియా హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ అసోసియేషన్ చైర్మన్ బోడ రాకేష్ నాయక్.

## ఢిల్లీ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ భాస్కర రావును కలిసిన అనంతగిరి మండల హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు.




**అనంతగిరి మండలం జనవరి 20 ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్ .** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనం తగిరి మండలం హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ మండల సంఘం అధ్యక్షుడు వంతల రాజ్ కుమార్. వైస్ ప్రెసిడెంట్ సోమల సోమేశ్. సెక్రటరీ చిట్టెం రమేష్. జాయింట్ సెక్రెటరీ పాంగి అప్పలస్వామి. ట్రెజరర్ కొర్ర రాజు. సభ్యులు చిట్టెం సురేష్ గొల్లూరిమోహన్ దాస్. చిట్టెం కామేష్. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ చైర్మన్ బోడ రాకేష్ నాయక్. ఢిల్లీ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కరరావును గౌరవపూర్వకంగా కలిసినట్లు అనంతగిరి మండల హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు వంతల రాజ్ కుమార్ ప్రజా జ్యోతికి తెలిపారు.

# ప్రొద్దుటూరులో హిందూ సమ్మేళన సమీక్ష సమావేశం



**జనవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :**ప్రొద్దుటూరులోని తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో జరిగిన హిందూ సమ్మేళన సమీక్ష సమావేశానికి ప్రొద్దుటూరులోని హిందూ సంఘాలు, విశ్వహిందూ పరిషత్ బజరంగదళ్, ఆరచవతీతీచసచవతీతీచస్, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులోని 20 బస్తీలలో హిందూ సమ్మేళనాలు ఘనంగా జరిగాయని ఇదేవిధంగా మునుముందు కూడా ఇలాంటి సమ్మేళనాలు విజయవంతమయితాయని ఆయన అన్నారు దేశం మొత్తం మీద ఇలాంటి కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగాయని ఈ కార్యక్రమం వలన హిందువులలో ఐక్యత ఏర్పడిందని ప్రతి హిందువును ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఈ హిందూ సమ్మేళనాలు చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఐక్యమత్యం అయ్యారని ఆయన అన్నారు ప్రతి హిందువు మన సంస్కృతి సంప్రదాయాలను క్రమం తప్పకుండా పాటిస్తూ భవిష్యత్ తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు అలవాటు చేయాలని అన్నారు మొత్తం హిందువులంతా సంగటితమై ఐక్యమత్యంగా ఉండాలని మన దేశాన్ని గురుస్తానంలో నిలవాలి నిలపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమన్వయకర్త డాక్టర్ పి డి వరుణ్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగార్జున, కాల్వ చలపతి, మార్కండేయ ప్రొద్దుటూరులోని 20 బస్తీల హిందూ సమ్మేళన సమన్వయ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం



**గుంతకల్లు జనవరి 20 (ప్రజా జ్యోతి):** జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత ప్రాజెక్టు డైరెక్టర్ అరుణ ఆదేశాల మేరకు మంగళవారం గుంతకల్లు లోని (కేజీబివి) కస్తూరిబా గాంధీ విద్యాలయం నందు ప్రిన్సిపాల్ మహుమ్మ దా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం మరియు పిల్లల లైంగిక వేధింపుల చట్టం గురిం చి బాలల హక్కుల గురించి చట్టాలు గురించి మహిళల చట్టాల గురించి చిన్న వయసు లోనే బాల్య వివాహం చేసుకో రాదని వాటి యొక్క నష్టాలు గురించి వివరించారు. మంచి ప్రవర్తనతో మెలగాలని తనకం టూ ఒక ద్యేయం ఉంచుకోవా లని వాటి మీదనే ఫోకస్ చేసి బాగా చదువుకోవాలి లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని విద్యార్థు లకు తెలిపారు. పిల్లల లైంగిక వేధింపుల చట్టం ఫోక్సో చట్టం గురించి జిల్లా లీగల్ ఆఫీసర్ సంధ్యారాణి చట్టాల గురించి వివరించారు. మహిళల చట్టాల గురించి జిల్లా లీగల్ అడ్వకేట్ శ్రీకళ పిల్లలు కు వివరించారు.గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకుని నూతన నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి నిరంతరం కృషి చేయాలని తెలిపారు.పబ్లిక్ పరీక్షలు దగ్గర లో ఉండటంతో పిల్లలు విలువైన సమయాన్ని వృదా చేయకుండా కష్టపడి చదివి ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. జిల్లా మహిళా సాధికారత సిబ్బంది మాట్లాడుతూ పిల్లలు మీరు అత్యవసర సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు 1098, ఉమెన్ హెల్పైన్ 181 పోలీస్ హెల్ప్ లైన్ 100 కు డయల్ చేయాలని విద్యార్థు లకు సూచించారు. అనంతరం విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారి కి బహుమతులు అందజేశా రు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మావతి జిల్లా ఔట్రీచ్ వర్కర్ వి. రమాదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్ట్.

ఎస్ఐ లోకేష్ వెల్లడి..



**కంబదూరు జనవరి 20(ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండలం లోని కురాకులపల్లి గ్రామానికి చెందిన ఎర్రంపల్లి శ్రీనివాస్ అనే యువకుడు, అదే గ్రామానికి చెందిన వెంకటస్వామి ని, కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడనే విషయం 2024 సంవత్సరం నవంబర్ 12వ తేదీనాడు కేసు నమోదు అయిందని,ప్రస్తుత కంబదూరు మండల లోకేష్ కుమార్ సోమవారం మీడియాకు తెలిపారు..ఐతే ఈ ముద్దాయి అప్పటి నుంచి పరారీ లో ఉండగా, విచారణ క్రమంలో రాబడిన సమాచారం మేరకు చెన్నంపల్లి బి కురాకుల పల్లి గ్రామాల మధ్య నున్న రహదారిలో తన సిబ్బంది తో కాపు కాచి ,పట్టుకుని అరెస్ట్ చేశామని ఆయన చెప్పారు.జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, గతంలో నమోదైన కేసు ల పురోగతిని చేధిస్తున్నామని ఆయన తెలియజేశారు.నిందితులు ఎన్ని రోజులు తప్పించుకుని తిరిగినా, ఏదొక రోజు చట్టం ముందు నిలబడాల్సిందే నని, కనుక దౌర్జన్యాలకు,అక్రమాలకు, దొంగతనాలకు, భూకబ్జాలకు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా , శాంతియుత వాతావరణం లో మెలిగి, ఆర్థికంగా ఎదిగి, కుటుంబాలను పోషించుకుని సత్ప్రవర్తన లో నడవాలని ఆయన మండల ప్రజలకు ఈ సందర్భంగా తెలియజేశారు.

# అభివృద్ధి...ఆదర్శం లో అగ్రగామి ఎస్.ఉప్పల పాడు ఆదర్శ గ్రామం



**జనవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఎస్.ఉప్పల పాడు ఆదర్శ గ్రామం లో పలు భవనాలకు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం గావించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్(ఈ గ్రామం ను దత్తతతీసు కున్నవారు) ..ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు శాసన సభ్యులు ఆది నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, కడప జిల్లా పూర్వపు కలెక్టర్ మరియు తెలంగాణ ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ సి.హరి కిరణ్,జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా,నాయకులు భూపేష్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కి సహకరించిన మాయలూరు రామ మనోహర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు.

ప్రారంభోత్సవాలుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మరియు భారత ప్రభుత్వ ఉమ్మడి సంస్థ ఆంధ్రప్రదేశ్ సౌర విద్యుత్ సంస్థ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే కమ్యూనిటీ భవనం మరియు డైనింగ్ హాల్నిధులు: అంచనా వ్యయం రూ. 75 లక్షలు, కే ఏ యు ఎం ఎస్ పి ఎల్ ఏ డి ఫండ్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ ఏపీ ట్రాన్స్కో వారిచే, సి ఎస్ ఆర్ ఫండ్ రూ.86 లక్షలతో కమ్యూనిటీ భవనం, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఎస్.ఉప్పులపాడు ఆదర్శ గ్రామం నందు 7 సి సి రోడ్లు మరియు 1 బియం.రోడ్లు నిధులు: ఎంజిఎనచజేఎస్ కింద అంచనా వ్యయం రూ.245 లక్షలు,పంచాయతీఇం జనీరింగ్ శాఖ ద్వారా రూ.278 లక్షల తో ఆదర్శ గ్రామం నందు 11 సీసీ రోడ్లు,బిటి రోడ్డు, రహదారులు మరియు భవనముల శాఖ తరుపున, నిధులు: రూ.490 లక్షలతో గూడెం చెరువు -దొప్పెర్ల రోడ్డు, ఎస్ . ఉప్పలపాడు - మేడిదిన్నే, మాధవరం బేస్తవేముల రోడ్డు మెరుగుపరచుటకు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఉప్పలపాడు ఆదర్శ గ్రామానికి శ్రీ గంగమ్మ దేవర దేవస్థానం పునః నిర్మాణం, నిధులు: సి జి ఎఫ్ కింద రూ. 55 లక్షలతో నిర్మాణం, ఈ కార్యక్రమంలో డ్వామా,డి ఆర్ డి ఏ పిడి ఆది శేషా రెడ్డి,రాజ్యలక్ష్మి,సంబంధిత జిల్లా అధికారులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులపై ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఆగ్రహం!



**జనవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** ప్రొద్దుటూరు మున్సిపల్ కమిష నర్ , మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో సహా ప్రతి ఒక్క అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని మండి పడ్డారు. జీతాలు తీసుకుంటున్నారు , వెళ్ళిపోతున్నారు,పత్రికల్లో రోజు కథనాలు వస్తుంటే సిగ్గు అనిపించడం లేదా?పని చేయాలనుకున్న అధికారులు ఉండండి , చేయలేం అనుకుంటే వెళ్ళిపోండి. మున్సిపల్ కమిషనర్ ఆశించినంత గా పనితీరు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రిటైర్డ్ అయిన ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని మున్సిపల్ ఆర్ డి కి ఫోన్ లో సంప్రదించారు. మున్సిపల్ పెట్రోల్ బంక్ లో కోటి 23 లక్షల అవినీతి జరిగితే ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. ఇంత అద్వాన్నమైన పనితీరు కలిగిన అధికారులను ఎప్పుడూ చూడలేదని కమిషనర్ పై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం పాఠశాలలకు కావలసిన పనులు గుర్తించండి అభివృద్ధి చేసుకుందాం

: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జనవరి 20 (ప్రజా జ్యోతి):** మంగళవారం పట్టణం మార్కెట్ యార్డ్ నందు గుంతకల్లు నియోజకవర్గం లో మూడు మండలాల సంబంధిం చిన ఎం ఈ ఓ సమీక్ష సమా వేశం నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరి యు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం 3 మండలా లలో విద్యావ్యవస్థ పిల్లల భవిష్యత్తు దృశ్య ప్రతి పాఠశా లలో ఉన్న సమస్యలను గుర్తిం చి సమగ్ర నివేదికను అందించా లని అధికారులను సూచించా రు. మన పిల్లల భవిష్యత్తుకు చదివే మొదటి మెట్టు విద్య కాబట్టి మనం ముందు జాగ్రత్త తో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు అయ్యేలా చూస్తా ను.అలాగే మన నియోజక వర్గంలో ఉన్న మంచి వ్యక్తులు దాతలు సహకారం కూడా తీసుకుందాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో సగంలో ఆగిపో యిన పనులు పూర్తి చేసి విద్యార్థులు బంగారు భవిష్య త్తు కు తోడ్పడుదాం అని అన్నారు. ఎంఈఓ లు విద్యాధికారులు, ఉపాధ్యా యుల సహకారంతో త్వరగా పాఠశాలల్లో ఉన్న సమస్యల ను, కావలసిన మౌలిక సదుపా యాలను గుర్తించి నివేదికను అందించాలని ఆదేశించారు.

# అమ్మవారిని దర్శించుకున్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



**జనవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవీ కన్యకపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భ ంగా కమలాపురంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అంతకుముందు ఎమ్మెల్యే ని ఆలయ చైర్మన్ కామిశెట్టి వెంకటరమణయ్య మరియు వాసవి కమిటీ సభ్యులు నాయకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, యువకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కె,ఈ, శ్యాం కుమార్



**పత్తికొండ జనవరి 20 (ప్రజా జ్యోతి):** పత్తికొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యం నందు శాసనసభ సభ్యులు శ్రీ.కే.ఈ. శ్యామ్ కుమార్ 38 మంది లబ్ధిదారులకు 25 లక్షల 50 వేల రూపాయలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేదవాళ్ల అనారోగ్యం తో వైద్యం చేసుకున్న వారు ఎన్టీఆర్ వైద్య సేవ వర్తిచని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అందించి పేదలకు అండగా నిలిచారు అని పేదల పక్షాన ఈ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అని అన్నారు. చెక్కుల అందుకున్న వారు ఎమ్మెల్యే కే. ఈ.శ్యామ్ కుమార్ గారికి అలాగే కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దించాలి

సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు


**తుగ్గలి జనవరి 20 (ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉపాధిని దెబ్బ కొట్టే చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పునర్దించాలని మంగళవారం నాడు సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు మంగళవారం నాడు తుగ్గలి మండలంలో, సిపిఎం మండల కార్యదర్శి శ్రీ రాములున ఇంటింటి ఉపాధి ప్రచార కార్యక్రమం చేపట్టారు వారి ఇంటింటికి తిరుగుతూ ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పనులు కల్పించే ఆఖరి చావుల నివారణకు వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నేడు మోడీ ప్రభుత్వం రద్దు చేసిన 2005లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నేడు మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని 2005లో వామపక్ష పార్టీలకు కృషితో ఈ పథకం వచ్చిందని ఈ పథకం ఈ నరేంద్ర మోడీ ప్రభుత్వం కొత్తగా వి బి జి రాజి చట్టం తెచ్చిందని ఈ చట్టం వలన ఉపాధి హామీ హక్కులను దెబ్బతీస్తుందని కేంద్రాల ప్రభుత్వాలు లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 71 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఈ పథకం వచ్చిందంటే యూపీఐ ప్రభుత్వం పై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెచ్చి ఈ పథకాన్ని అమలు చేయడానికి ఈ పథకం వలన గ్రామీణ పేద ప్రజలకు పని గ్యారంటీ కల్పిస్తుందని కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేటర్లు ఒత్తిడి వలన పాత చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టం అమలు చేసిందని మోడీ ప్రభుత్వానికి ఉపాధి హామీ



చట్టాన్ని ఎత్తివేయాలని ఆలోచన మొదటి నుంచి ఉందని అందులో భాగంగానే ఉపాధి హామీ పథకాన్ని బడ్జెట్లో నిధులు తగ్గించుకుంటూ వస్తుందని గతంలో కేంద్ర ప్రభుత్వం నిధులు 90% రాష్ట్ర ప్రభుత్వం నిధులు 10% కలిపి ఉపాధి హామీ పథకాన్ని ఖర్చు చేయాలని గతం చట్టంలో ఉన్నందున ఇప్పటి వచ్చిన వి బి జి రాజి చట్టంలో కేంద్ర ప్రభుత్వం నిధులు 60 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు 40% ఖర్చు చేయాలని ఉన్నదని ఈ చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారత్ పడుతుందని నిధులు ఖర్చు చేయలేక రాష్ట్ర ప్రభుత్వం కూడా చేతులెత్తేస్తే పరిస్థితి ఉందనే గత 25 చట్టంలో అడిగిన వారందరికీ పని ఉండేదని ప్రస్తుతం చట్టంలో కేంద్ర ప్రభుత్వమే పని చూపిస్తుందని పని చూపించేటప్పుడు కార్మికులు పనులు కల్పించే రకంగా ఉన్నందని ప్రస్తుతం చట్టంలో కేంద్ర ప్రభుత్వమే పని చూపిస్తుందని పని చూపించడమే కార్మికులకు పనులుగా కల్పించే రకంగా ఉందని ఈ రకంగా కేంద్ర ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్ర పడుతుందని ప్రజలను మభ్యంపెట్టడానికి 125 రోజులు ఉపాధి పనులు అంటూ ప్రచారం చేస్తున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టాన్ని రద్దు చేసి పాత మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పురందరించకపోతే గ్రామీణ ప్రాంతాల్లో పేదలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మం గారి మఠం నందు శ్రీ శ్రీ శ్రీ వెంకటాద్రి స్వాముల వారు పీఠాధిపథ్యం గావించిన సందర్బంగా!

**జనవరి 20 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నిన్న రాత్రి మన శ్రీ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం అల్లాడుపల్లె నుండి కమిటీ సభ్యులు,ఇతర ప్రాంత విశ్వబ్రాహ్మణులు అందరం కలిసి బ్రహ్మం గారి మఠం వెళ్లడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాల్గొన్న సభ్యులు.అధ్యక్షులు:కమ్మర మురళీకృష్ణ ఆచార్యులు ఉపాధ్యక్షులు:గొడ్లవీటి నాగరత్న ఆచార్యులుసెక్రటరీ:వడ్ల శ్రీధర్ ఆచార్యులుజాయింట్ సెక్రటరీ:బాణాల పద్మనాభాచార్యులుకోశాధికారి:అందె గురు బ్రహ్మఆచార్యులుకమిటీ సభ్యులు:కరమల బాల సుబ్రహ్మణ్యం ఆచార్యులు గొడ్లవీటి విశ్వనాద్ ఆచార్యులుద్రోణ శ్రీనివాసఆచార్యులు, నెమ్మికంటి నరసింహాచార్యులు,కమ్మర ఉదయ్ ఆచార్యులు,చిన్న దండ్లూరు రవీంద్ర ఆచార్యులు, కొరుగోమ్మి గురు బాల బ్రహ్మఆచార్యులు, కమ్మర హరినాథ్ ఆచార్యులు, కొర్రపాటి నీలకంఠం ఆచార్యులు, బొల్లవరం కుళ్లాయి ఆచార్యులు, మృత్యుంజయ వీరప్రతాప్ ఆచార్యులు. ఇతర ప్రాంత విశ్వబ్రాహ్మణులుఅందె శ్రీనివాసఆచార్యులు-(గుడిపాడు గ్రామం) కొరుగోమ్మి మురళీకృష్ణ ఆచార్యులు - ప్రొద్దుటూరు, వడ్ల వీరభద్ర ఆచార్యులు-ప్రొద్దుటూరు, పెద్ద పుత్త సురేంద్ర ఆచార్యులు-ప్రొద్దుటూరు, గిద్దలూరు సుబ్రహ్మణ్యం ఆచార్యులు ప్రొద్దుటూరు, కమ్మర మల్లిఖార్జున ఆచార్యులు ప్రొద్దుటూరు,చిన్న దండ్లూరు జస్వంత్ ఆచార్యులు దువ్వూరు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న ప్రతి ఒక్క సభ్యుల ందరికి పేరేపేరునా ధన్యవాదములు తెలియజేస్తు న్నాము. అలాగే స్థానికం గా బ్రహ్మం గారి మఠం నందు సహకరించిన ఆంధ్ర-కర్ణాటక సత్రం నిర్వాహకులకు, మఠం విశ్వబ్రా హ్మణ సంఘం ప్రతాప్ ఆచార్యులకు, గోవింద స్వాము లకు,మనోహర చతీచచార్య లకు, విశ్వరూపం ఆచార్యులకు,ప్రసాద్ ఆచార్యులకు, గురుబ్రహ్మం ఆచార్యులకు,టెంపుల్ స్టాఫ్ గూడూరు వేణుగోపాల్ ఆచార్యులు గారికి,గొడ్లవీటి పరిపూర్ణ ఆచార్యులకు, నొస్సం ధత్తాత్రేయ స్వాములకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నామని వారు తెలియజేశారు.



# జగన్ పరిహారం ఇస్తామని చెప్పి పట్టించుకోలేదు.

ఎమ్మెల్యే అమిలినేని.

భైరవానితిప్ప ప్రాజెక్ట్ పునర్నిర్మాత సీఎం చంద్రబాబు నాయుడు.

మన ప్రాంత అభివృద్ధి కోసం శ్రీనివాసులు ముందుంటారు.

2029 ఎన్నికలకంటే ముందు కృష్ణా జలాలు తీసుకువస్తాం..విప్ కాలువ శ్రీనివాసులు.

గత ఐదేళ్లు రైతులకు పరిహారం ఇవ్వక పోవడంతో పనులు ఆగిపోయాయి.

గత మంత్రి ఐదేళ్లు దందాలు,అక్రమ అర్జనపైనే దృష్టి పెట్టి,కాలువ పనులను గాలికి వదిలేసింది.

కృష్ణా జలాలు వస్తే 114 చెరువులతో పాటు,కుందుర్పి మండలం జంబగుంపల వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేస్తే నీటి కొరత లేని నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుంది.

నేడు ప్రజలు స్వచ్ఛందంగా కాలువకు భూములు ఇస్తున్నారు..




**కళ్యాణదుర్గం : జనవరి 20,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.**కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం పొబ్బర్లపల్లి సమీపంలో గత ఏడాది జులై 05న బీటీపీ కాలువ పునఃప్రారంభం నుంచి నేటి వరకు జరుగుతున్న పనుల పురోగతి,జరుగుతున్న పనుల వద్ద ఎదురువుతున్న ఇబ్బందులు మరింత వేగంగా పనులు జరిగేందుకు ప్రభుత్వం పరిహారం చెల్లించాల్సిన పరిహారాన్ని వీలైనంత త్వరగా ఇచ్చేలా ప్రతిపాదనలు పంపేందుకు నేడు కాలువ పరిశీలనకు స్థానిక రైతులు,టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు,రాష్ట్ర ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పర్యటించి అక్కడ సంబంధిత ఇంజనీయర్లతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత ఐదేళ్లు జగన్ రెండు సార్లు రాయదుర్గం,కళ్యాణదుర్గంలో రైతు దినోత్సవాలకు వచ్చి ఒక సారి రెండు నెలల్లో రైతులకు పరిహారం అందిస్తామన్నారు ,రెండో సారి కొన్ని రోజుల్లోనే అని చెప్పి వెళ్లారు తప్ప ఎక్కడా కూడా భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందలేదు .నాడు ప్రతి ప్రాజెక్ట్ కూడా పనులు జరగకుండా ఆపేశారు, అందులో బీటీపీ ప్రాజెక్ట్ కూడా ఒకటి,ఇక ఇక్కడ మంత్రిగా పనిచేసిన ఉషాశ్రీ చరణ్ కేవలం ఆమె దందాలు, కబ్జాలు,అక్రమ సంపాదనపైనే ప్రత్యేక దృష్టి పెట్టిందే తప్పా బీటీపీ ప్రాజెక్ట్ ను గాలికి వదిలేసిందన్నారు.నేడు మేము చేస్తున్న పనులను చూసి స్వచ్ఛందంగా వచ్చి భూములను కాలువ తవ్వేందుకు ఇస్తున్నారు.అంటే ఈ ప్రాంతానికి నీటి ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకుని మమ్మల్ని నమ్మిన రైతుల కోసం ముఖ్యమంత్రి గారిని అనేక మార్లు కలసి పనులు తిరిగి ప్రారంభించామని,కాంట్రాక్ట్ సంస్థ ఎస్సార్సీ వారిని ఒప్పించి పనులు చేపిస్తున్నాం.కృష్ణా జలాలు ఈ ప్రాంతానికి వస్తే రాయదుర్గం,కళ్యాణదుర్గం ప్రాంతాలు పూర్తి స్థాయిలో హార్టికల్చర్ హబ్ గా తయారై దేశంలోనే అత్యంత నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధిస్తారని వారు తెలిపారు.ముఖ్యంగా బిటిపి కాలువకు నీళ్ళు వచ్చిన రోజే సన్మానం చేయించుకుంటాం అని ఎన్నికల సమయంలో ఏ గ్రామానికి వెళ్లిన కాలువ నీరు అందేలా సమకూరం చేస్తామని,నేను కూడా రైతు కుటుంబమే నేటికీ కూడా మా కుటుంబంతో కలిసి వ్యవసాయం చేస్తూ పది మందికి పని కల్పిస్తామని,అదే విధంగా గ్రామాలకు కనీస రహదారులు లేవు,గ్రామాల్లో వైద్య సదుపాయాలు లేవు అవి కూడా అనుకూలం చేస్తామని,గడచిన ఐదేళ్లు స్వంత లిక్కర్ తయారు చేసి నాసిరకం ముందు అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని వారు పేర్కొన్నారు.కాలువ నీరు అందడం ద్వారా రైతులు నాణ్యమైన పంటలు మన ప్రాంతంలో పండిస్తారు.రాబోయే రోజుల్లో మన రెండు నియోజకవర్గాలు కలిసి మెలిసి అభివృద్ధి చేస్తాం,మేం ఇద్దరం కలిసి ఈ ప్రాంతాన్ని పర్యాటన ప్రాంతంగా అభివృద్ధి చేద్దాం.సుమారు 15,20, ఎకరాలు పొలం ఉన్నా నీళ్ళు లేక వలస వెళ్లే పరిస్థితి నేడు నెలకొంది. బీటీపి కు పూర్తీ స్థాయిలో నీళ్ళు ఇస్తే రెండు మండలాలు సస్యశ్యామలం అవుతాయి.ఇది కేవలం చంద్రబాబు నాయుడు గారు మాత్రమే చేయగలరు అని తెలిపారు.కాలువ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ పూర్తయితే రెండు మండలాల్లో ఉన్న 22 వేల ఎకరాలకు సాగునీరు అందుతాయని,అంతే కాకుండా బోరు బావులు రీచార్జ్ అయి రైతులు పంటలు పండించుకుని వలసలు పూర్తిగా ఆగుతాయని,రెండు నియోజకవర్గాల ప్రజల తరపున సురేంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలుపుతున్నాను,పనిచేయలేని పనికిమాలిన నాయకులు నేడు మా ప్రభుత్వాన్ని విమర్శిస్తు న్నారు.రాయలసీమకు వైసీపీ నాయకులు ద్రోహం చేశారు .పెద్ద ఎత్తున నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన రైతులతో బీటీపి కాలువ పనులు పురోగతిపై భారీ స్థాయి సమావేశం ప్రజావేధిక నందు నిర్వహించారు.మరింత శరవేగంగా పనులు చేయడం కోసం చేపట్టాల్సిన పనులను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం పనులు పరిశీలించిన కాలువ, అమిలినేని.ఎన్ని ఇబ్బందులు వచ్చినా 2029 లోగా కృష్ణా జలాలతో బీటీపీ నింపుతామని ఆయన పేర్కొన్నారు.ఈ క్రమంలో బిటిపి ప్రాజెక్ట్ పరిశీలనకు పెద్ద ఎత్తున సీనియర్ నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

# " ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటం

- పంచాయతీ ప్రగతి కోసం సర్పంచ్ వనమా రాంబాబు భగీరథ ప్రయత్నం!"

తాటియాకులగూడెం పంచాయతీ "ప్రజల కష్టమే నా కష్టం.. గ్రామ ప్రగతే నా లక్ష్యం" అనే నినాదంతో సర్పంచ్ వనమా రాంబాబు.

అధికారుల చుట్టూ ప్రజలు తిరిగే రోజులు పోవాలి.. సమస్యల పరిష్కారం కోసం ఫైల్లే ప్రజల వద్దకు రావాలి. నా పంచాయతీ ప్రజల ప్రయోజనాలే నాకు పరమావధి." - సర్పంచ్ వనమా రాంబాబు.



**జనవరి.. 20 ( ప్రజాజ్యోతి జీలుగుమిల్లి):** జీలుగుమిల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 'జనవాణి' కార్యక్రమంలో సర్పంచ్ వనమా రాంబాబు తన పంచాయతీ సమస్యల పై అధికారులకు అర్జీలు అందజేశారు, ? తాటియాకులగూడెం పంచాయతీ "ప్రజల కష్టమే నా కష్టం.. గ్రామ ప్రగతే నా లక్ష్యం" అనే నినాదంతో సర్పంచ్ వనమా రాంబాబు ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేస్తున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన 'జనవాణి' కార్యక్రమంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొని, తన పంచాయతీ పరిధిలోని పెండింగ్?లో ఉన్న పలు దీర్ఘకాలిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.?సామాన్యులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, సర్పంచ్ స్వయంగా బాధ్యత తీసుకుని ప్రజా సమస్యల పై అధికారులను వెల్లడించారు.

? సమస్యల తీవ్రతను వివరిస్తూ, గతంలో ఇచ్చిన విజ్ఞప్తుల స్థితిగతులను ప్రస్తావిస్తూ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధుల మంజూరు పై పట్టుబట్టారు.

**అధికారుల ముందుంచిన ప్రధాన డిమాండ్లు.** దెబ్బతిన్న అంతర్గత రహదారుల పునర్నిర్మాణం చేపట్టాలని, వర్షాల కారణంగా పలుచోట్ల సిమెంట్ రోడ్లు పాడైపోయాయి వాటిని మరమ్మతులు చేయాలని కోరారు ?గ్రామాల్లోని పలు చోట్ల మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పైపులైన్ల విస్తరణ మరియు రక్షిత మంచినీటి పథకాల పునరుద్ధరణను డిమాండ్ చేశారు.మురుగు కాలువలు పూడిక తీయాలని, దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ల ద్వారా చర్యలు చేపట్టాలని విన్నవించారు.

**సంక్షేమ ఫలాలు:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్, రేషన్ కార్డు అందేలా చూడాలని, సాంకేతిక కారణాలతో ఆగిపోయిన పథకాలను పునరుద్ధరించాలని లబ్ధిదారుల పక్షాన గట్టిగా కోరారు.?ప్రజాస్వామ్యంలో సర్పంచ్ పోషిస్తున్న కీలక పాత్ర ?సర్పంచ్ వనమా రాంబాబు ఈ వేదికను ఉపయోగించుకోవడం ద్వారా వ్యవస్థలో వచ్చే మార్పులు రావడమే నా ధ్యేయం అన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో బాపట్లలో హెల్మెట్ తనిఖీలు




--టౌన్ సీఐ రాంబాబు

**బాపట్ల జనవరి 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం గడియార స్తంభం సమీపంలో ద్విచక్ర వాహనాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బాపట్ల టౌన్ సీఐ రాంబాబు స్వయంగా పాల్గొని,ప్రధాన రహదారులపై ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించారా లేదా అన్నదానిపై టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె నస్రీన్ తో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా టౌన్ సీఐ రాంబాబు మాట్లాడుతూ,జిల్లా ఎస్పీ సూచనల ప్రకారం రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు. ఒక్క క్షణ నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగుల్చుతుంది అని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని, వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, బీమా వంటి పత్రాలను ఎప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై జరిమానాలు విధించినట్లు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.ప్రజలు పోలీసులకు సహకరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని జిల్లా పోలీస్ శాఖ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## తుగ్గలిలో ట్రైన్లు ఆపాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవత్సవ ను కలిసిన వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు

బిజెపి మండల అధ్యక్షుడు చక్కరాళ్ల టైలర్ లక్ష్మన్న,

బిజెపి మాజీ అధ్యక్షులు లక్ష్మణస్వామి నాయుడు,



**తుగ్గలి జనవరి 20 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రమైన తుగ్గలి రైల్వే స్టేషన్లో త్వరలో ప్రారంభం కానున్న ధర్మవరం నర్సాపూర్, గుంతకల్ మార్కాపురం ప్యాసింజర్ ట్రైన్లు ఆపాలని మంగళవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవత్సవ డోన్ రైల్వే స్టేషన్లో బిజెపి మండల అధ్యక్షులు చక్రాల టైలర్ లక్ష్మన్న, మాజీ అధ్యక్షులు లక్ష్మణ స్వామి నాయుడు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు టైలర్ లక్ష్మన్న మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శభిరి విన్నపం మేరకు రైల్వే అధికారులు ఈ ట్రైన్లను త్వరలో ప్రారంభిస్తున్నారని, అయితే ఈ ట్రైన్ లో తుగ్గలి లో ఆగడం లేదని అన్నారు. తుగ్గలి రైల్వే స్టేషన్ కు దేశంలోనే ప్రసిద్ధిగాంచిన జొన్నగిరి గోల్డ్ మైన్స్ నుండి ఎంతోమంది అక్కడ పని చేసే ఉద్యోగులు వివిధ ప్రాంతాలకు వెళుతుంటారని, అలాగే అశోకుని శిలాశాసనాలు చూసేందుకు వచ్చే పర్యాటకులు, పెరవలి రంగనాథ స్వామి ఆలయం కు వచ్చే భక్తులు,అంతేగాక ఆదోని, మంత్రాలయం, పత్తికొండ నియోజవర్గ కేంద్రాలతో పాటు దాదాపు 20 గ్రామాల నుండి ప్రజలు ఈ రైల్వే స్టేషన్ నుండి వివిధ ప్రాంతాలకు వెళు తుంటారు అన్నారు. అంతేకాక గుంతకల్ నుండి కర్నూల్, నంద్యాల రైల్వే స్టేషన్లో మధ్య లో ఉండే రైల్వే స్టేషన్లలో అన్నింటికంటే తుగ్గలి రైల్వే స్టేషన్ నుండి రైల్వేకు ప్రయాణికుల టికెట్ల ఆదాయం ఎక్కువగా వస్తుందని తెలిపారు. అందువల్ల తుగ్గలి స్టేషన్లో ఈ ట్రైన్ లో ఆపాలని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవత్సవ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐ టూల్స్ పై శిక్షణ ప్రారంభం




**గుంతకల్లు జనవరి 20 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో ఏఐ టూల్స్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ను ప్రారంభించారు. అడ్వాన్స్ రీసెర్చ్ మెథడాలజీ విత్ ఏఐ టూల్స్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్స్ అనే అంశం మీద ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు బ్లాక్ బాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు సంయుక్త ఆధ్వర్యంలో 20. 1. 2026 నుండి 24. 1. 2026 వరకు జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఆఫ్ లన్ అండ్ ఆన్ లైన్ మోడ్ లో నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కళాశా లలోని అధ్యాపకులు రిజిస్ట్రే షన్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా విచ్చేసిన డాక్టర్. కె. జ్ఞానేశ్వర్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఎఫ్. ఎ. సి) కడప కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా అధ్యాపకులు విద్యా బోధనలో నూ పరిశోధనలోనూ ఏఐ టూల్స్ ని ఎలా ఉపయోగిం చాలో తెలుసుకుంటారు. నిజంగా ఈ కార్యక్రమం పరిశో ధన చేసేటువంటి వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య మాట్లాడు తూ పరిశోధనకు సంబంధించి న అంశాలను వాటికి కావాల్సి న ఏఐ టూల్స్ ను ఈ కార్యక్ర మం ద్వారా తెలుసుకుంటారు. అదేవిధంగా అధ్యాపకులు అందరూ కూడా ఈ ఏఐ టూల్స్ ను ఉపయోగించి పరిశోధన పత్రాలను వివిధ జర్నల్స్ లో పబ్లిష్ చేయడం ద్వారా ఎనచవతీతీచఎసి గ్రేడ్ పెంచు కోవడానికి ఉపయోగపడుతుం దని అధ్యాపకులకు సూచించా రు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో సిహెచ్. సాహిల్ రామ్ కో ఫౌండర్ సీఈవో ×ఱూఖుజూ ట్రైనర్ మరియు రీసర్చ్చర్, టీ. చైతన్య రెడ్డి, ట్రైనర్ ఐదు రోజుల కార్యక్ర మానికి రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరిస్తారు. ఐదు రోజులు జరిగే అడ్వాన్స్ రీసెర్చ్ మెథడాలజీ విత్ ఏఐ టూల్స్ ఫర్ అకాడమిక్ ఎక్సలెన్స్ కార్యక్రమం ద్వారా అధ్యాప కులు పరిశోధకులు తమ పరిశోధనలో ఏఐ టూల్స్ ను ఏ విధంగా ఉపయోగించు కోవాలి అనే విషయాలను తెలియజేస్తారు. ఈ కార్యక్ర మంలో కోఆర్డినేటర్లు ఎ. రవిశంకర్ శర్మ మరియు డాక్టర్. ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమా న్ని నిర్వహించడానికి అవకా శం ఇచ్చినటువంటి కళాశాలల విద్యా కమిషనర్ కి అదేవిధం గా బ్లాక్ బక్స్ ప్రైవేట్ లిమిటె డ్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు మరియు హానర్స్ చదువుతున్న విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది.

## పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ.శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**తుగ్గలి జనవరి 20 ( ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండల పరిధిలోని శభాష్ పురం పంచాయతీలోని జిజీరాల గ్రామంలో పొన్నెరుసు రామక్క 49 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ అందజేశారు సోమశేఖర్ గౌడ్ మాట్లాడుతూ పేదవాళ్లు అనారోగ్యం తో వైద్యం చేసుకున్న వారు ఎన్టీఆర్ వైద్య సేవ వర్తిచని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అందించి పేదలకు అండగా నిలిచారు అని పేదల పక్షాన ఈ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అని అన్నారు. చెక్కుల అందుకున్న వారు ఎమ్మెల్యే కే. ఈ.శ్యామ్ కుమార్ గారికి అలాగే కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో శ్యామ్ కుమార్ పేదలకు తెలుగుదేశం ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు

## విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.

### మాకొడికి పాఠశాలను సందర్శించిన డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్ రెడ్డి,ఎంఈఓ శ్రీధర్.

### ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సేవలపై ప్రశంశలు కురిపించిన అధికారులు.

### బద్దే నాయక్ ను ప్రత్యేకంగా అభినందించిన డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్ రెడ్డి,మండల విద్యాధికారి శ్రీధర్.




**కళ్యాణదుర్గం : జనవరి 20,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కళ్యాణ దుర్గం పరిధిలోని శెట్టూరు మండల మాకొడికి పాఠశాలను డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్ రెడ్డి,విద్యాశాఖ అధికారి శ్రీధర్ సందర్శించారు.పదవ తరగతి విద్యార్థులు పరీక్షలం టే భయం వీడి,పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని శెట్టూరు మండల డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్ రెడ్డి మరియు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) శ్రీధర్ పరీక్షల సన్నద్ధతపై సమీక్ష చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు పాఠశాల రికార్డులను పరిశీలించి,విద్యార్థుల అభ్యసన తీరును అడిగి తెలుసుకు న్నారు.పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ.పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకా కుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు.మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ తల్లిదండ్రులకు,గ్రామానికి మరియు పాఠశాలకు మంచి పేరు తీసుక రావాలని వారు ఆకాంక్షించారు.ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సేవలపై ప్రశంసలు కురిపిస్తూ?అనంతరం,పాఠశాల ఆవరణలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన తరగతి గదిని వారు పరిశీలించారు.పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల సౌకర్యార్థం ట్రస్ట్ చేస్తున్న కృషిని వారు కొనియాడారు.సామాజిక బాధ్యతతో విద్యా రంగానికి సహకరిస్తున్న ట్రస్ట్ ప్రతినిధి బద్దే నాయక్ డిప్యూటీ తహసీల్దార్ మరియు ఎంఈఓ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,ఉపాధ్యాయులు నాగిరెడ్డి,ఓబులేసు,వన్నూర్ స్వామి లు పాల్గొన్నారు.

## శాంతి--అహింసలే సమాజానికి మార్గదర్శకాలు : జిల్లా ఎస్పీ



**బాపట్ల జనవరి 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** శాంతి, అహింసలకు ప్రతిరూపంగా నిలిచిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవితం నేటి సమాజానికి మార్గదర్శకమని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పేర్కొన్నారు.మాఘ శుద్ధ విదియ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ ఘట్టం భారతీయ సంస్కృతిలో అపూర్వమైన అధ్యాయమని అన్నారు. లోకశాంతి, సామాజిక సమతుల్యత, స్త్రీజాతి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం అమ్మవారు చేసిన త్యాగం యుగయుగాల పాటు స్ఫూర్తినిస్తుందని వివరించారు.బలప్రయోగం ద్వారా కాదు, ఆత్మబలం ద్వారా సమాజాన్ని మార్చవచ్చని అమ్మవారు తన జీవితంతో నిరూపించారని కొనియాడారు.విష్ణువర్ధనుడి అణచివేతను ఎదుర్కొంటూ రక్తపాతం లేకుండా శాంతి మార్గాన్ని ఎంచుకున్న అమ్మవారి ధైర్యం సమాజ శ్రేయస్సు పట్ల ఆమెకు ఉన్న నిబద్ధతను చాటుతుందని అన్నారు. నేటి కాలంలో పెరుగుతున్న హింస, నేరప్రవృత్తుల నేపథ్యంలో అమ్మవారి బోధనలు మరింత ప్రాసంగికమవుతున్నాయని అభిప్రాయపడ్డారు.ప్రజల రక్షణే లక్ష్యంగా పనిచేసే పోలీస్ శాఖకు అమ్మవారు చూపిన ధైర్యం, నైతికత, సేవాభావం ఆదర్శప్రాయమని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ, చట్టపరమైన బాధ్యతలను ధర్మబద్ధంగా నిర్వర్తించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతోనే నేరరహిత సమాజం సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ బి. శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ పి. విజయసారధి, అడ్మిన్ ఆర్?ఐ మౌలుద్దిన్, డీసీఆర్?బీ ఇన్?స్పెక్టర్ కె. భుజంగరావుతో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతకల్లు డివిజన్లో భద్రత తనిఖీలు నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**గుంతకల్లు జనవరి 20 (ప్రజా జ్యోతి):** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మంగళవా రం గుంతకల్లు డివిజన్?లోని గుంతకల్లు రైల్వే స్టేషన్ తో సహా బళ్లారి--గుంతకల్లు-- డోన్--నంద్యాల సెక్షన్?లో భద్రత తనిఖీలు నిర్వహించా రు. ఈ తనిఖీలో ఆయనతోపాటు గుంతకల్లు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర శేఖర్ గుప్తా, ప్రధాన విభాగిధిపతులు మరి యు ప్రధాన కార్యాలయం డివిజన్?కు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొ న్నారు.జనరల్ మేనేజర్ బళ్లారి నుంచి రియర్ విండో తనిఖీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే ట్రాక్?ల భద్రతా అంశాలను పరిశీలించారు. ఇందులో కర్వ్ నెం.19 (కిమీ 283) మరియు కర్వ్ నెం.22 (కిమీ 238),లెవెల్ క్రాసింగ్స్ (ఎల్ సి నెం.118 మరియు ఎల్ సి నెం.154), సిగ్నలింగ్ వ్యవస్థ, వంతెనలు మరియు ఈ సెక్షన్?లోని ము ఖ్యమైన స్టేషన్లను పరిశీలిం చారు. అలాగే గేట్?మెన్లతో వారి పనివిధానాలు, పని పరి స్థితులపై చర్చించారు. గుంతకల్లు లోని మెడికల్ రిలీఫ్ వాన్ మరియు ప్రమాద సహాయ రైలులో అందుబాటు లో ఉన్న సదుపాయాలు, సౌకర్యాలు ఆయన పరిశీలిం చారు. అనంతరం గుంతకల్లు రైల్వే స్టేషన్?లో నిర్వహించిన భద్రతా సదస్సులో పాల్గొని, ఆటోమేటిక్ సిగ్నలింగ్ మరి యు రైట్ హ్యాండ్ సిగ్నల్స్ స్థానాలపై సమాచార కరపత్రా లను విడుదల చేశారు.అలాగే గుంతకల్లు రైల్వే స్టేషన్?లోని క్రూ లాబీని తనిఖీ చేసి, లోకో పైలట్లు మరియు ట్రైన్ మేనే జర్లతో



పరస్పరం మాట్లాడారు. రన్నింగ్ రూమ్?లో అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. తనిఖీ సమయంలో డోన్ అమృత్ స్టేషన్?లో రూ: 46.41 కోట్ల వ్యయంతో కొనసాగుతు న్న పునర్నిర్మాణ పనులను సమీక్షించారు. ప్రయాణికుల సదుపాయాలను మెరుగుపర చేందుకు పనులను వేగవంతం గా పూర్తి చేయాలని అధికారు లకు ఆయన ఆదేశించారు. పాణ్యం స్టేషన్?లో ప్లాట్? ఫారమ్? లపై ప్రయాణికుల సదుపాయాలను పరిశీలించి, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో మాజీ ఎంపీ సూర్య ప్రకాశ్ రెడ్డి సహా పలువురు ప్రజా ప్రతి నిధులు జనరల్ మేనేజర్?ను కలసి స్థానిక అవసరాలను తెలియజేస్తూ వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం జనరల్ మేనేజర్ సిబ్బందితో సంభాషించి, రోజువారి పనిలో సాధారణంగా ఎదురయ్యే సమస్యలను గురించి అడిగి తెలుసుకుని, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారుల కు సూచించారు. మీడియా ప్రతినిధులతో కూడా సంభాషించారు.

# ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించుటకు సమయం కేటాయించని ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం విడనాడాలి.

### కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియలో అధికారుల నిర్లక్ష్యంపై విచారణ చేపట్టాలి.

### డివైఎఫ్ఐ డిమాండ్

**బద్వేల్ జనవరి 20 (ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియలో అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై విచారణ జరిపి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏవో గారికి వినతి పత్రం సమర్పించుటకు డివైఎఫ్ఐ పట్టణ నాయకత్వం గంటల తరబడి వేచి ఉన్న వినతి పత్రం స్వీకరించకపోవడంతో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆర్డిఓ గది తలుపుకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియలో తీవ్ర పరిపాలన లోపాలు అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.2026 జనవరి మూడవ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిరుద్యోగుల నుంచి దరఖాస్తు ఫారాలు స్వీకరించగా ఒక్క అభ్యర్థికి కూడా వెబ్సైట్లో గానీ మ్యా నువల్ గా గాని దరఖాస్తు చేసుకున్నట్లు రసీదులు ఇవ్వలే దని, ఇది ముమ్మాటికి అధికా రుల బాధ్యత రాహిత్యమే నని, దరఖాస్తుల స్వీకరణకు సంబం ధించి ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేకుండా వెబ్సైట్లో చెక్ చేసుకోవాలని లబ్ధిదారుల కు అధికారులు సూచించిన వెబ్సైట్లో నేటి వరకు లాగిన్ అవుతున్నప్పటికీ దరఖాస్తు నెంబర్లు గాని, అభ్యర్థుల పేర్లు గాని, రసీదులు గాని కనిపిం చకపోవడం పరిపాలన వైఫల్యాన్ని స్పష్టంగా చూపిసు న్నదని ఈ పరిస్థితి నిరుద్యో గులలో తీవ్ర ఆందోళనను మరియు అను మానాలను కలిగిస్తున్నాయని, రసీదులు ఇవ్వకుండా అప్లికే షన్లు స్వీకరి ంచడం ప్రభుత్వ నియామక నిబంధనలకు పారద ర్శక సూత్రాలకు పూర్తిగా విరుద్ధ మని ఈ ప్రక్రియకు సంబం ధించిన కమిటీ అధికారుల పర్యవేక్షణ లోపం సమన్వయ లో పం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తుంటే, అందుకు భిన్నంగా బద్వేల్ ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారానికై వచ్చిన ఫిర్యాదుదారులను గంటల తరబడి వేచి ఉంచడం సరైనది కాదని, సంబంధిత కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా కూటమి ప్రభుత్వ పరిపాలనకు చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉన్నదని, ఇప్పటికైనా స్థానిక కూటమి నాయకులు, జిల్లా అధికారులు, ఆర్డిఓ కార్యాలయ సిబ్బందిపై విచారణ చేపట్టి ఫిర్యాదుదారుల అర్జీలను సకాలంలో స్వీకరించుటకు తగిన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో డివైఎఫచవతీీచ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫచవతీీచ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ూ ఖ మస్తాన్ షరీఫ్,ఆదిల్, పట్టణ నాయకులు ఎస్. ప్రవీణ్ కుమార్, ఓబుల్ రెడ్డి, చాపల్లి. సుధాకర్, ఉప్పులూరు బాల గురయ్య లు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పై రాజీపడేది లేదు

### -- జనవాణిలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గట్టి హెచ్చరిక.

### జిల్లా జనసేన కార్యదర్శి గడ్డం మడుగు రవికుమార్

### జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమడుగు రవికుమార్

### జీలుగుమిల్లిలో 'జనవాణి'కి పోటెత్తిన జనం

### అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు..

### అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు

**జనవరి.. 20.. ( ప్రజాజ్యోతి జీలుగుమిల్లి) :** ప్రజా సమస్యలకు సత్వర, శాశ్వత పరిష్కారాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పోలవరం శాస నసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు. మంగళవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన 'జనవాణి' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భూ వివాదాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ పనులు, విద్యుత్ సమస్యలు, తాగునీటి కొరత, రహదారులు, ఇళ్ళ నిర్మాణం వంటి అంశాలపై ప్రజలు ఎమ్మెల్యేకు వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూప్రజల సమస్యలే తన రాజకీయ ప్రాధాన్యత అని ఉద్ఘాటించారు.ప్రజలు నేరుగా తమ బాధలు చెప్పుకునేందుకు




'జనవాణి' చక్కటి వేదికగా నిలుస్తోందన్నారు.వచ్చిన ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తున్నామని, ఒక్క సమస్య కూడా పెండింగ్?లో ఉండకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

ప్రతి సమస్యకు నాణ్యమైన, శాశ్వత పరిష్కారం చూపిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

**అధికారులకు హెచ్చరిక:** ప్రజల అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే, అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులను పిలిపించి మాట్లాడారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజలకు న్యాయం జరిగే వరకు అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్వో, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులతో పాటు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి, సొసైటీ అధ్యక్షుడు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు చిర్రి శ్రీనివాస్, కుంజా రమేష్, నాలి శ్రీను, పద్దం వెంకటకృష్ణ, గూడపాటి అరుణ్, కోలా మధు, బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, దావీదు, సాంబ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మదనంతపురంలో దుర్గమ్మ దేవర లో పాల్గొన్న బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి అంజి



**మద్దికేర జనవరి 20 (ప్రజా జ్యోతి):** కర్నూలు జిల్లా మద్దికేర మండల పరిధిలోని మదనంతపురం గ్రామంలో మంగళవారం శ్రీమతి బోయ గుంతా నాగలక్ష్మి, శ్రీ బోయ గుంతా హనుమన్న దంపతుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ అవ్వ దేవర మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి.వి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి అంజి, బి.వి.ఎస్ తుగ్గలి మండల అధ్యక్షులు వి.వి. నాయుడు, బి.వి.ఎస్ మద్దికేర మండల అధ్యక్షులు మురళి, తుగ్గలి ఎంపీపీ గౌరవ సలహాదారుడు హనుమంతు, చక్రాల ఎంపీటీసీ రాజు, మాజీ జెడ్పీటీసీ పురుషోత్తం చౌదరి, మాజీ ఎంపీపీ ధనుంజయ, ఎంపీటీసీ శ్రీను, మాజీ ఎంపీటీసీ గోవిందు, బొమ్మనపల్లి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయ గుంతా హనుమన్న, బోయ గుంతా డీలర్ సంజప్ప ఆధ్వర్యంలో బాణాసంచా కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ, డ్రమ్స్ వాయిద్యాల నడుమ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. యువత కేరింతలు, నినాదాలతో పండుగ వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం డ్రమ్స్ వాయిద్యాలతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం శ్రీ శ్రీ శ్రీ ఆదికవి వాల్మీకి మహర్షి ఆలయం, శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ అవ్వ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయ గుంతా హనుమన్న, బోయ గుంతా డీలర్ సంజప్పలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ మహోత్సవం గ్రామంలో భక్తి, ఐక్యత, ఆనందోత్సాహాల నడుమ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఏసి రంగడు, జి.పరశురాముడు, టి.రంగస్వామి, నారాయణ పి.రామాంజనేయులు కె.నాగేష్, వి.గోవిందు, పి.శేఖర్, కాంతు, వై రాముడు, బి శేఖర్, దేవేంద్ర, జి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా మహిళవిభాగ కార్యదర్శిగా సంపూర్ణమ్మ



**విడవలూరు జనవరి 20 ప్రజా జ్యోతి :** మండలంలోని వావిళ్ళ గ్రామానికి చెందిన సంపూర్ణమ్మ కు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధ్యక్షులువైయస్ వైసిపి జిల్లా మహిళా విభాగం కార్యదర్శిగా సంపూర్ణమ్మను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి నాకు వైసీపీ జిల్లా మహిళా విభాగ కార్యదర్శిగా ఇవ్వటం నాకు ఎంతో సంతోష ంగా ఉందని మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి నల్లపరెడ్డిప్రసన్నకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## డొంకను రాజకీయం చేయవద్దు - మన్మధరావుపేట రైతులు





**విడవలూరు జనవరి 20 ప్రజా జ్యోతి:** మండలంలోని మన్మధరావుపేటలోని పొలంలో డొంక ఏర్పాటుకు పురాతన పశు వైద్యశాల భవనానికి చెందిన రబ్బిస్ను తరలించడం జరిగిందని గ్రామ రైతులు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పొలంలో డొంక లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్య ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి దృష్టికి తీసుకెళ్లగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వెంటనే డొంక బాగు చేసేందుకు లక్ష రూపాయలు నగదు మంజూరు చేశారన్నారు ఆ నగదుతో పశు వైద్యశాల అధికారులను సంప్రదించి శిధిలా వ్యవస్థలో ఉన్న భవనానికి చెందిన రబ్బిశను డొంకోక తోలుకోవడం జరిగింది అన్నారు. కానీ కొన్ని పత్రికలలో ఎమ్మెల్యే ఇచ్చిన నగదును దుర్వినియోగం చేసి అధికారులు ప్రమేయం లేకుండా ఇస్తాను సారంగా పశు వైద్యశాల భవనాన్ని కూల్చారని అవాస్తవాలు ప్రచురించాలని వారు ఆరోపించారు. నాయకులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే ఇచ్చిన నగదును తామేఉపయోగించుకుంటున్నామని వారు స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# వెబ్‌ల్యాండ్ ఇతరులు భూములపై స్పెషల్ డ్రైవ్

### -- సచివాలయాల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్



**బాపట్ల జనవరి 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** వెబ్‌ల్యాండ్‌లో 'ఇతరులు' కేటగిరీ కింద నమోదైన భూములకు యజమానులను గుర్తించి, వారి పేర్లతో ఆన్?లైన్?లో సక్రమంగా నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా అధికారులను ఆదేశించారు. అదే సమయంలో సచివాలయాల సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.కర్లపాలెం మ ండలం పేరలి గ్రామంలో వెబ్‌ల్యాండ్‌లో 'ఇతరులు' కేటగిరీ కింద నమోదైన భూములను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో మొత్తం 6,516 ఎకరాల భూమి ఉండగా, అందులో 2,764 ఎకరాలు 'ఇతరులు' కేటగిరీలో నమోదు కావడం అనుమానాస్పదమని పేర్కొంటూ సంబంధిత రెవెన్యూ దస్త్రాలను ఆయన పరిశీలించారు.భూమి ఎవరిదో స్పష్టత లేకుండా వెబ్?ల్యాండ్?లో 'ఇతరులు'గా నమోదు చేయడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వెబ్?ల్యాండ్ నమోదు ప్రక్రియ సక్రమంగా జరగకపోవడంతోనే ప్రభుత్వం రీ--సర్వే చేపట్టిందని గుర్తుచేశారు.ఒకే గ్రామంలో వేల ఎకరాలు 'ఇతరులు' కేటగిరీలో ఉండటంపై అధికారులను ప్రశ్నిస్తూ, వెబ్‌ల్యాండ్‌ను స్వయంగా తెరిచి పరిశీలించారు. అనంతరం క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించారు. 590 సర్వే నంబర్ కింద ఆవుల నాగేశ్వరరావు కు చెందిన 8 ఎకరాల పిత్రార్జిత భూమి పంచుకోకపోవడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమైందని గుర్తించారు. అదే సర్వే నంబర్?లో మరో 85 సెంట్ల భూమి ఉన్నట్లు రైతులు కలెక్టర్‌కు వివరించారు. ఈ భూములన్నింటినీ సర్వే నిర్వహించి, గ్రామస్థాయి విచారణ జరిపి, వెబ్‌ల్యాండ్‌లో సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అనంతరం కలెక్టర్ పేరలి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టికలు, దస్త్రాలు, ఆన్?లైన్ హాజరు వివరాలను పరిశీలించగా, కొందరు సిబ్బంది హాజరు నమోదు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామ విఆరచవతీతీచ రెండు నెలలుగా సెలవులో ఉండటంపై ఆరా తీసి, తక్షణమే క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిజిటల్ అసిస్టెంట్ కిరణ్, మహిళా పోలీసు విధులకు ఆలస్యంగా రావడంపై మందలించారు.సచివాలయాల సిబ్బంది ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా సచివాలయంలోనే ఉండాలని, ఆ సమయంలో విధుల్లో లేకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా డిప్యూటేషన్?కు వెళ్తే అటువంటి డిప్యూటేషన్లను రద్దు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియా, ఈడిఎం కుమార్ రాజన్, ఉప తహసిల్దార్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత గొడవలో సాల్మన్ మృతి చెందడం దురదృష్టకరం

- వ్యక్తిగత సంఘటనలకు రాజకీయ రంగు పులమడం వైసిపి నేతలు మానుకోవాలి
- నిజాలను వక్రీకరించి రాజకీయ లబ్ది పొందాలన్నదే వైసిపి ప్రయత్నం
- గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన దాడులు ,హత్యల చరిత్ర ప్రజలకు తెలిసిందే
- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్తారు
- ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** మాచర్ల లో రెండు కుటుంబాల మధ్య వ్యక్తిగతంగా జరిగిన గొడవలో సాల్మన్ అనే వ్యక్తి మృతి చెందడం దురదృష్టకరమని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాచర్ల వంటి వ్యక్తిగత సంఘటనలకు వైసిపి నేతలు రాజకీయ రంగు పులమడం అన్యాయమన్నారు. ఎవరు ఎప్పుడు చనిపోతారా అని ఎదురు చూసి జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. రెండు కుటుంబాలకు మధ్య జరిగిన వ్యక్తిగత గొడవను కూటమి ప్రభుత్వం పై నెట్టే ప్రయత్నాన్ని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. నిజాలను వక్రీకరించి రాజకీయ లబ్ది పొందాలనే వైసీపీ ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎస్సీ ,బీసీ సోదరులపై జరిగిన దాడులు ,హత్యల చరిత్ర ప్రజలకు తెలిసిందే అన్నారు. తుని నియోజకవర్గానికి చెందిన బీసీ నేత బంగారయ్య అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటనపై వైసీపీ ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదన్నారు. బీసీ లను ,ఎస్సీ లను చులకనగా చూసి అనేక సందర్భాల్లో వారిపై దాడులు చేసి మృతికి కారకులు ఎవరూ ప్రజలకు తెలుసని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లలో 10 శాతం తగ్గించడం వల్ల 16,800 బీసీ ప్రతినిధులు రాజ్యాంగబద్ధమైన పదవులకు దూరమయ్యారన్నారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ వేధించిన ఘటనా వైసిపి పాలనకు నిదర్శనమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తప్పనిసరిగా మరొకసారి వైసీపీ కు గుణపాఠం చెప్తారని ఎద్దేవా చేశారు.

# మహిళల రక్షణకే నారీశక్తి యాప్

- ప్రతీ ఒక్కరూ నారీశక్తి యాప్ పై అవగాహన కలిగి ఉండాలి
- ఆమదాలవలస సర్కిల్ శక్తి టీమ్ 2, ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** మహిళల రక్షణ కొరకే నారీ శక్తి యాప్ రూపొందించడం జరిగిందని ఆమదాలవలస సర్కిల్ శక్తి టీమ్ 2, ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ అన్నారు..హెచ్.సి రాంబాబు ,ఎల్ ఎన్ పేట మండలం ,కొమ్ము వలస ,గొట్టుపల్లి , బోరమంపురం గ్రామంలో మహిళలకు ,స్కూల్ పిల్లలకి సుమారు 159 మంది విద్యార్థులకు శక్తి యాప్ డౌన్లోడింగ్ దాని ఆవశ్యకత , ఆన్లైన్ మోసాలు , డ్రగ్స్ అవేర్నెస్, గుట్కా గంజాయివంటి మత్తు పానీయాలు వల్లంకలిగే అనర్థాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,శక్తి యాప్ ఉపయోగం ,శక్తి యాప్ గూర్చి అవగాహన కల్పించారు.అందుబాటులో గల టోల్ ఫ్రీ నెంబర్ లు 100/112, 1098, 181, 1091, 1930, 1972,101 ,1073,1363,108 గూర్చి, అత్యవసర పరిస్థితి లో, ఎలా వినియోగించు కోవాలి , బాధితులు పోలీసులు నుండి రక్షణ ఎలా పొందాలి అన్నది తదితర అంశంలు గూర్చి, పొక్సో యాక్ట్, బాల్య వివాహాలు, మిస్సింగ్ అయినవారి గూర్చి , మానవ అక్రమ రవాణా తదితర విషయంలు గూర్చి వివరించారు .ఈ కార్యక్రమంలో ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ , హెచ్ సి రాంబాబు, మరియు సరుబుజ్జిలి పీ.ఎస్ సిబ్బంది,ప్రిన్సిపల్,లు పాల్గొని ప్రతి మహిళ చరవాణి లో తప్పనిసరిగా శక్తి యాప్ కలిగి ఉండాలని,అనుమానితులు ఎవరైనా గ్రామాలలో తిరిగితే పోలీసులకి సమాచారం ఇవ్వాలని అవగాహనా కల్పించారు.అనంతరం అక్కడి మహిళలకు శక్తి యాప్ డౌన్లోడింగ్ చేశారు,అనంతరం విద్యార్థులు కి క్రమశిక్షణ తప్పని సరి అని ఎటువంటి వెసనాలకి అట్రాక్షన్ కీ లోను కావద్దని, తల్లిదండ్రులు బాల్య వివాహం చేయుటకు ప్రయత్నించినట్లయితే తక్షణమే సమాచారం చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కి ఇవ్వవలసిందిగా విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150మంది విద్యార్థిని విద్యార్థులు , ఫాకల్టీ, గ్రామస్థులు,మహిళలు 100 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు , మహిళలు సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేస్ బుక్ , ఇన్స్టాగ్రామ్ , ట్విట్టర్ లలో వ్యక్తిగత సమాచారం షేర్ చేయవద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం అందించాలన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,